# <u>విషయ సూచిక</u>

29. యేసు జననము (JESUS BIRTH)

30. యేసు బాప్తిస్మము మరియు శోధింపబడుట (JOSUS BAPTISM AND TEMPTATION)

31. సేనా దయ్యము పట్టిన వాగు(THE DEMON - POSSESSED MAN)

32. విత్తు వాని ఉపమానము(THE PARABLE OF THE SOWER)

33. 500ల మందికి ఆహారము మరియు నీళ్ల మీద నడుచుట(FEEDING OF 500AND WALKING ON THE WATER)

34. కుష్ట రోగులు వంగిపోయిన నడుము గల స్త్రీ బాగుపడుట(HEALING LEPPERS AND A CRIPPLED WOMAN)

35. తప్పిపోయిన గొర్రె, పోగొట్టు కొన్న నాణెము మరియు జక్కయ్య (THE LOST SHEEP, COIN AND ZECHAEUS)

36. లాజరు బ్రతికింపబడుట (LAZARUS RANSED FROM THE DEAD)

37. కరుణ లేని దాసుని ఉపమానము(THE UNMERCIFU; SAVEMT PARABLES)

38. పది మంది కన్యకలు, గొర్రెలు మరియు మేకలు(THE TEN VIRGINS AND THE SHEEP GOALS)

39. యెరూషలేము జయ ప్రవేశం(TRIUMPHAL ENTRY IN TO JERUSOLEM)

40. పభురాత్రి భోజనము మరియు బంత్రౌతులకు పట్టుబడుట(THE LAST SUPPER AND BETRAYAL)

41. యేసు శోదన, సిలువ మరణము మరియు పాతిపెట్టబడుట(JESUS CRUWFIXON AND BUNAL)

42. యేసు పునరుత్థానము మరియు గొప్ప ఆజ్ఞ (JESUS RESUREEETION AND GREET COMMISION)

## 29.యేసు జననము (మత్తయి 1:18-25)

**మత్తయి 1.**

18. యేసు క్రీస్తు జననవిధ మెట్లనగా, ఆయన తల్లియైన మరియు యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుప ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.

19. ఆమె భర్తయైన యోసేపు నీతిమంతడై యుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను.

20. అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించు కొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై - దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భర్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది. పరిశుద్ధాత్మ వలన కలిగినది.

21. ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు 'యేసు' అను పేరు పెట్టు దవనెను.

22. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మాను యేలను పేరు పెట్టుదురు.

23. అని ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరు నట్లు ఇదంతయు జరిగెను ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము.

24. యోసేపు నిద్రమేలుకొని ప్రభువు దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారము చేసి. తన భార్యను చేర్చుకొని.

25. ఆమె కుమారుని కను వరకు ఆమెను ఎరుగకుండెను; అతడు ఆ కుమారునికి యేసు అను పేరు పెట్టెను.

## 29. యేసు జననము (మత్తయి 1:18-25)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION :-</u>** పాత నిబంధన లోని సంఘటనల తరువాత అనగా 400 సం॥ల నిశ్శబ్ద కాం తరువాత - ఇశ్రాయేలీయులలో యేసు జన్మించెను, పాత నిబంధన కాలములో మెస్సీయాను పంపబోతున్నానని దేవుడు తన ప్రవక్తల ద్వారా తెలియ పరిచెను. ఆయన కోసము వేచియున్న సమయము ముగిసి పోయింది. యేసు క్రీస్తు దేవుని కుమారుడిగా మనుష్య కుమారుడిగా ఇశ్రాయేలీయులకు వాగ్ధానముగా వచ్చెను. యేసు అని దేవుని చేత నామకరణము చేయబడింది యేసు అనగా రక్షకుడని అర్ధము, మరియు ఆయన సర్వలోక రక్షకునిగా పంపబడెను.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

యేసు దేవునిగా మరియు మానవునిగా జన్మించెనని నేర్చుకొనుట.
యేసు కొరకు దేవుడు ప్రారంభము నుండే ప్రణాళికను కలిగి యున్నాడని గ్రహించుట.
దైవత్వము త్రిత్వంగా బయల్పరచబడినట్లుగా చూచుట.
పరిశుద్ధాత్మ శక్తిని రూఢీ పరచుట.

**<u>తీరు, విదము : ATTITUDE :-</u>**

మనలను రక్షించు వాడైన దేవుని యందు విశ్వాసముంచుట.
నమ్మకంగా ఉండాలి, భయపడకూడదు ఎందుకనగా దేవుడు మనకు తోడై యున్నాడు.
మనలను ప్రభువునకు సమర్పించుకొనాలి ఎందుకనగా ఆయన దేవుడు.

**<u>కార్యాలు : ACTION :-</u>**

ప్రభువు సూచనలను వినుట
పభువునకు విధేయులగుట, ఏది చేయ వలెనో, ఏది చేయకూడదో ఆయన తెలిపినపుడు.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగాలు :-</u>**

హెబ్రి 1:1-2 “పూర్వకాల మందు నానా సమయములోను నానా విదములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట లాడిన దేవుడు! ఈ దినముల అంత మందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్థమునకును వారసునిగా నియమించెను ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను”.

**<u>ధ్యానము కొరకైన వాక్యబాగాలు :-</u>**

యెషయా 7:14, 9:2-6, లూకా 2:1-20,
కొలొస్స 2:9, హెబ్రి1:1-3.

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. మరియ కన్యగా ఉన్నప్పడు ఆమె ఎలా గర్భము ధరించినది?
   మత్తయి 1:18-20 (పరిశుద్ధాత్మ శక్తి వలన)
2. కన్యగా పరిశుద్ధాత్మ ద్వారా మరియ గర్భము నుండి యేసు జన్మించినప్పటి నుండి ఎలా పరిగణింపబడెను.
   (మత్తయి 1:21, 23) (దేవుని కుమారుడిగా, మనుష్య కుమారుడిగా)
   I పేతురు 2:21-25, హెబ్రి 4:14 -15, లూకా 1:26-38.
   ప్రత్యేకంగా లూకా 1:35 గమనించండి.
3. ఈ పాఠ్యము బాగ మందు యేసేపు ఏమి చేసెనని తెలియును?
   (మత్తయి 1:19-20) (యేసేపు నీతిమంతుడు గనుక మరియను అవమాన పరచక రహస్యముగా ఆమెను విడనాడ నుద్దేశించేను).
4. దూతకు యేసేపునకు ప్రత్యమైన దాని నుండి మనము ఏమి నేర్చుకొన గలము ప్రత్యక్షమైయ్యెను, యేసేపు ఏమి చేయవలెనో ఆ దూత సూచించెను).
5. యేసు తానే ప్రజలను వారి పాపముల నుండి రక్షించును అంటే అర్ధమేమిటి)
   (మత్తయి 1:21) (మానవులు పాపులు, వారి పాపము నుండి విడుదల పొందలేని నిస్సహాయులు కనుక ఆయన ఒక్క పాపము నుండి విడుదల చేయ సమర్ధుడు)
6. యేసు జననము దేవుని ప్రణాళిక నెరవేర్పుయని మనము ఎలా తెలుసుకొన గలము? (మత్తయి 1:22 (ప్రవక్తల ద్వారా చెప్పబడినది నెరవేరెను (యెష 9:7))
7. యేసు యొక్క మరొక పేరు ఏమిటి? దాని అర్ధమేమిటి?
   (మత్తయి 1:23) ("ఇమ్మానుయేలు" అనగా దేవుడు మనకు తోడని అర్ధము)
8. యేసేపు మేల్కొనినపుడు ఏమి చేసెను?
   (మత్తయి 1:24), (మరియను చేర్చుకొనెను)
9. యేసు జననమునకు ముందు యేసేపుకు మరియతో గల సంబంధము ఏమిటి?
   (మత్తయి 1:24-25) (ప్రధానము చేయబడిరి గాని వారు ఏకము కాలేదు).

**చర్చనీయాంశాలు:-**

1. మరియ జీవితములో చేసినట్లుగా, మన జీవితాల్లో కూడ అద్భుతాలు జరుగు నిమిత్తము పరిశుద్ధాత్మ కొరకు మనము చూచుచున్నామా?
   (మత్తయి 1:18,23)
2. యేసు దేవుని కుమారుడిగా, మనుష్యకుమారుడిగా ప్రత్యక్షమవ్వడములో మనము గ్రహించే వ్యత్యాసము ఏమిటి?
   (మత్తయి 1:21, 23), (ఆయన పరిపూర్ణుడు గనుక మనుష్య కుమారునిగా మనతో సంబంధము కలిగి యుంటాడు, దేవుడు గనుక దేవుని కుమారుడిగా తన మరణ పునరుత్థానముల ద్వారా మనలను పాపముల నుండి రక్షించగలడు).
3. నీతి జీవితము చూచుటకు ఎలాగుండవలెను.
   (మత్తయి 1:19) (యేసేపువలె)
4. జీవితములో మనము ఎలాగు నిర్ణయము తీసుకొనగలము?
   (మత్తయి 1:20) (యేసేపువలె రక్షకుడు మరియు దేవుని యందు విశ్వాసముంచవలెను. దేవుడు తెలియ జేసిన దాని ప్రకారము)
5. ప్రభువు నీతో ఎలా మాట్లాడుతాడు?
   (మత్తయి 1:20) (వాక్యము ద్వారా)
6. మన జీవితములో సంబవించిన వాటికి ఎందుకు భయపడ అవసరము లేదు?
   (మత్తయి 1:21) (దేవుడు మనతో ఉన్నాడు గనుక)
7. యేసు జన్మించకమునుపు ఆయనను గూర్చి మనకు ఏమి తెలియును?
   (మత్తయి 1:21) (యేసు తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించునని ప్రవక్తల ద్వారా తెలియజేయబడెను).
8. యేసు దేని నుండి నిన్ను రక్షించునూ? ఎలా?
   (మత్తయి 1:21) (పాపము నుండి, తన బల్యర్పణ ద్వారా)
9. యేసు యొక్క మూడు నామాలు అనగా (1) యేసు (2) క్రీస్తు (3) ఇమ్మాను యేలు గూర్చి చర్చించుము?
   (మత్తయి 1:21, లూకా 4:18, మత్తయి 1:23)
10. దేవుని యొక్క నమ్మకత్వములో దేవుని ఆదరణను ఎలా కనుగొనగలం?
    (మత్తయి 1:22) (ఆయన ఎల్లప్పడు ఏమి చేయునో అదే చేస్తాడు).
11. దేవుని గూర్చి బోధించుటలో ఇమ్మాను యేలు పేరు యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
    (మత్తయి 1:23) (అది దేవుని వ్యక్తిత్వాన్ని, మనకొరకు ఆయన వాగ్ధానము)
12. ప్రభువు సూచల నిచ్చినపుడు యేసేపు ఎలా స్పందించాడు?
    (మత్తయి 1:24-25) (దేవుని ఆజ్ఞకు యేసేపు విధేయతచూపాడు).

## 30. యేసు బాప్తీస్మము మరియు శోదన
## మత్తయి 3:1-4:11

మత్తయి 3.

1. ఆ దినముల యందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి.
2. పరలోకరాజ్యము సమీపించియున్నది, మారు మనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను.
3. ప్రభువు మార్గము సిద్ధపరచుడి.
అరణ్యములో కేకవేయు నొకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినవాడితడే.
4. ఈ యెహాను ఒంటె రోమములు వస్త్రమును మొలచుట్టు తోలు దట్టియు ధరించుకొనువాడు; మిడతలు అడవి తేనెయు అతనికి ఆహారము.
5. ఆ సమయమున యెరుషలేమువారును యూదయ వారందరును యొర్ధాను నదీప్రాంతముల వారందరును. అతని యొద్దకు వచ్చి
6. తమ పాపములు ఒప్పకొనుచు. యొర్ధాను నదిలో అతని చేత బాప్తిస్మము పొందుచుండి.
7. అతడు పరిసయ్యులలోను, సద్దూకయ్యులలోను అనేకులు బాప్తిస్మము పొందవచ్చుట చూచి - సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెడు; మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుడి.
8. అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరు చెప్పకొన తలంచవద్దు.
9. దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీలో చెప్పచున్నాను.
10. ఇప్పడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును.
11. మారు మనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తి మంతుడు ఆయన చెప్పలు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నిలోను మీకు బాప్తిస్మమిచ్చును.
12. ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది, ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుమలను కొట్టులోపోసి. ఆరని అగ్నిలో పొట్టును కాల్చివేయునని వారిలో చెప్పెను.
13. ఆ సమయమున యోహాను చేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయ నుండి యొర్ధాను దగ్గరనున్న అతని యొద్దకు వచ్చెను.
14. అందుకు యోహాను - నేను నీచేత బాప్తిస్మము పొంద వలసిన వాడనై యుండగా నా యొద్దకు వచ్చుచున్నావా; అని ఆయనను నివారింపజూచెను గాని!
15. యేసు - ఇప్పటికి కానియ్యు నీతి యావత్తు ఈ లాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను.
16. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను, ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురము వలె దిగి తన మీదికి వచ్చుట చూచెను.
17. మరియు - ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనా నందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను.

**మత్తయి 4:1-11**

1. అప్పడు యేసు అపవాది చేత శోధింపబడుటకు ఆత్మ వల్లన అరణ్యమునకు కొనిపోబడెను.
2. నలువది దినములు నలువదిరాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా.
3. ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి - నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆ జ్ఞాపించు మనెను.
4. అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను.
5. అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసికొని పోయి. దేవాలయ శిఖరమున ఆయనను నిలువ బెట్టి.
6. నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము - ఆయన నిన్ను గూర్చి. తన దూతల కాజ్ఞాపించును. నీ పాదమెప్పడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు.
7. అని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను అందుకు యేసు ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని మరియొక చోట వ్రాయబడియున్నదని వానితో చెప్పెను.
8. మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి. యీ లోకరాజ్యములన్నిటిని వాటి మహిమను ఆయనకు చూపి.
9. నీవు సాగిలపడి నాకు నమస్కారము చెసినయెడల వీటనన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా.
10. యేసు వానితో - సాతానా పొమ్ము.

    - ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి
    
      ఆయనను మాత్రము సేవింపవలెను.
11. అని వ్రాయబడియున్నదనెను! అంతట అపవాది ఆయనను విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.

## 30. యేసు యొక్క బాప్తిస్మము మరియు శోదన
## మత్తయి 3:1-4,11
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION :-</u>** బాప్తిస్మము యోహాను అనేకులకు మారు మనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చును యేసు కొరకు మార్గమును సిద్ధపరచు చుండెను. రానై యున్న ఆగొప్ప వానిని ప్రకటించుచుండెను. యేసు క్రీస్తు ఆయనే తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును. సమస్త నీతి యొక్క నెరవేర్పును పరిపూర్తి చేసెను యేసు క్రీస్తు పరిపూర్ణమైన సమర్పణ కలిగి యుండెను. యోహాను ఇచ్చిన బాప్తిస్మము గుండా యేసు తన పరిచర్యను ప్రారంభించెను త్రిత్వం (తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ) గా దేవుని యొక్క అధికారము తెలియజేయబడెను. యేసు బాప్తిస్మము పొందన తరువాత అపవాది చేత శోదింపబడుటకు ఆయన అరణ్యమునకు కొని పోబడెను. శోధనంతటిలో తన జీవితములో ఏ పాపము లేని వాడుగా ఉండెను. అదే విధంగా యేసు గొప్ప ప్రధాన యాజకుడిగా సేవచేసెను.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

మారు మనస్సు యొక్క అవసరతను గుర్తించుట.

దేవుని బహుమానము బాప్తిస్మము వలన ఇవ్వబడుతుందని అర్ధంచేసుకొనుట.

పరీక్షలలో మరియు శోదనలలో దేవుడు ఉద్దేశ్యాన్ని నెరవేర్చుట.

శోదనకు ఎలా స్పందించాలో తెలుసుకొనుట.

**<u>తీరు, విధము : ATTITUDE :-</u>**

మన జీవితాలలో దేవుని వాక్యము మరియు బాప్తిస్మము ఉన్నతమైన ప్రాధాన్యతను కలుగజేస్తుంది.

మన జీవితాలలో అపవాదిని దేవుని శక్తి నాశనము చేయునని గుర్తించుట.

**<u>కార్యాలు : ACTION :-</u>**

మన పాపములకు క్షమాపణ పొంది దేవుని వైపు తిరుగుట.

దేవుని వాక్యము మరియు బాప్తిస్మము ద్వారా ఉచితంగా దొరికే దేవుని కృపను అనుభవించుట.

సాతానును ఎదుర్కొనుటకు వాక్యములో స్పందించుట.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగాలు :-</u>**

హెబ్రి 4:14-16 “ఆకాశ మండలము గుండ వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు. గనుక మనము ఒప్పకొనిన దానిని గట్టిగా చేపట్టుదుము. మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహాను భవము లేని వాడుకాడు గాని, సమస్త విషయములలోను మన వలెనే శోధింపబడినను. ఆయన పాపము లేని వాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము”.

అపో॥ కా 2:38-39 “పేతురు - మీరు మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతి వాడును యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్ధానము మీకును మీ పిల్లలకును దూరస్తులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను”.

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు :-**

యెషయా 40:28-31, మార్కు 16:16, యోహాను 10:10, అపో॥కా 2:38 రోమా 6:3-4, I కొరింథీ 10:132, తీతు 3:4-7, హెబ్రి 4:14-16, యాకోబు 1:2, 13-15. I పేతురు 3:21, 5:8-9, I యోహాను 2:1-2, 15-17.

**పాఠము నందలి ప్రశ్నలు:**

1. యోహాను బాప్తిస్మమిచ్చేటపుడు “మారుమనస్సు” పొందిడని చెప్పాడు అనగా దాని అర్థమేమిటి?
   (మత్తయి 3:2)
2. బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి ప్రవచించినదెవరు?
   (మత్తయి 3:3) (యెషయా)
3. అనేక ప్రాంతముల నుండి జనులు ఎందుకు కూడి వచ్చిరి?
   (మత్తయి 3:5-7)
4. యోహాను సద్దూకయ్యులకు, పరిసయ్యులకు ఇచ్చిన హెచ్చరిక లోని అర్థము ఏమిటి?
   (మత్తయి 3:8)
5. మంచి ఫలాలు ఫలించ చెట్టుకు ఏమి జరుగుతుంది?
   (మత్తయి 3:10)
6. యోహాను తరువాత వచ్చినది ఎవరు?
   మత్తయి 3:11-14
7. యేసు యోర్ధాను నదికి ఎందుకు వెళ్లెను?
   (మత్తయి 3:13)
8. యేసు బాప్తిస్మము పొందాలనే కోరికకు యోహాను స్పందన ఏమిటి?
   (మత్తయి 3:14-15)
9. యేసు బాప్తిస్మము పొందిన అరణ్యములోనికి కొనిపోయింది?
   (మత్తయి 16-17)
10. యేసును ఆత్మ ఎందుకు అరణ్యములోనికి కొనిపోయింది?
    (మత్తయి 4:1) (హెబ్రి 4:15)
11. యేసు 40 రాత్రులు మరియు పగళ్ళు ఏమి చేసి యుండెను?
    (మత్తయి 4:12)
12. అరణ్యములో మొదటిగా అపవాది యేసును ఎలా శోధించంది?
    (మత్తయి 4:3)
13. రెండవదిగా అపవాది యేసును ఎలా శోధించంది ?
    (మత్తయి 4:6, కీర్తనలు 91:11-12)
14. అపవాది యొక్క రెండవ శోధన యొక్క బుజువు ఏమిటి?
    (మత్తయి 4:6) (వాక్యమును ఉపయోగించి అపవాది యేసును శోధించంది)
15. అపవాది యేసును శోధించిన మూడవ శోధన ఏమిటి?
    (మత్తయి 4:8-9) (నేత్రాశ)
16. ఆ మూడు రకాలైన శోదనలకు యేసు ఎలా స్పందించాడు?
    (మత్తయి 4:4,7,10) (వాక్యముతో - ఇలావ్రాయబడి వుందని)

17. ఆ మూడు శోదనలు తరువాత యేసు అపవాదిని ఆదేశించడములో యేసును గూర్చిన ఋజువు ఏమిటి?

    (మత్తయి 4:10) (యేసు సర్వాధికారము గలవాడు)

18. అపవాది యేసును విడిచి పోయిన తరువాత యేసుకు పరిచర్య చేయడానికి దేవదూతలు రావడము గూర్చిన ప్రాముఖ్యితలు ఏమి?

    (మత్తయి 4:11)

19. యేసు యొక్క శోధన ఎంతో బావగర్భితమైనది ఎందువలన?
    (ఆదాము, హర్వలు అపవాది చేత శోధింపబడి ఓడిపోయిరి అందువలన పాపము, తద్వారా మరణము మానవజాతికి సంబంధించెను. యేసు కూడా అపవాది చేత శోధింపబడియు జయము పోందాడు అపవాదిపై తద్వారా ఏధేనులో మానవ జాతి శాపంగా లభించిన మరణపు ముల్లును యేసు విడిచి వేశాడు).

**<u>చర్చనీయాంశాలు:-</u>**

1. మారు మనస్సు యొక్క అర్థమేమిటి?
2. యోహాను యొక్క సందేశము (మారుమనస్సు పొందలనేది) ఈ దినము మనకు ఏమి బోధించుచున్నది?
3. రక్షణ కొరకు తరుచుగా మన విశ్వాసము ఏమిటి?

    (మత్తయి 3:8-9)

4. దేవుని పనుల కొరకు ఏ విధమైన తీరును వెతకాలి?

    (మత్తయి 3:8-10)

5. మంచి ఫలాలు ఎక్కడ నుండి వస్తాయి?

    (మత్తయి 3:8-9)

6. మనము తప్పక వినవలెననే హెచ్చరిక ఏమిటి?

    (మత్తయి 3:7-10)

7. యేసు బాప్తిస్మము మనకు ఇచ్చే అర్థము ఏమిటి?

    (మత్తయి 3:15-17)

8. మారు మనస్సు యొక్క బాప్తిస్మమును గూర్చిన యోహాను సందేశము యొక్క అర్థమేమిటి?

    (మత్తయి 3:6,11)

9. ఈ పాఠములో త్రిత్వమును ఎక్కడ చూడగలము?

    మత్తయి 3:16-17

10. శరీరానుసారంగా నడవడం కంటే ఆత్మానుసారంగా నడవడము మేలు అనే దాని యొక్క అర్థము ఏమిటి?

    (మత్తయి 4:1)

11. మన జీవితాల్లోకి ఎందుకు దేవుడు శోదనలకు అనుమతిని ఇస్తాడు?

(మత్తయి 4:1)

(శోధనలో మన బలహీనతలను, అపజయాలను చూడగలము, దేవుని అవసరతను, చూడగలము. ఈ లోకసంబంధమైన జీవితము కంటే పరలోక సంబంధమైన జీవితము ఎంతో గోప్పదని దాని కొరకు మన హృదయాలలో శుద్ధిని కలుగ జేసి పరిశుభ్రపరుస్తుంది ఈ వచన బాగాలను చూడండి యాకోబు 1:2-4. I పేతురు 1:6-7)

12. అరణ్యములో ప్రజలు ఏమి ఎదుర్కొందురు?

(రోగమును, తెగి పోయిన సంబందాన్ని, ఒంటరి తనాన్ని, ఆర్థిక లోపాన్ని, అనిశ్చితను, మరియు మరణమును).

13. పాపములోపడవేయుటకు అపవాది ఎలా ప్రయత్నం చేయును?

(I యోహాను 2:15-17) (యేసు ఏవిదమైన శోధనలను ఎదుర్కొన్నాడో అదేవిధంగా సాతాను మన పట్ల కూడా ప్రయత్నం చేస్తుంది మనలను పాపములో పడవేయుటకు ఆకలి (శరీరాశ), సంపద మరియు లోకము (నేత్రాశ), నిన్ను నీవు పడద్రోచుకొనుట (జీవపు డంభం) యాకోబు 1:13-15).

14. ఎలా శోధనలను మనము ఎదుర్కొనాలి? లేక జయించాలి.

(మత్తయి 4:4, 7, 10) (దేవుని వాక్యమును వెంబడించుచూ దానిలో దాని వలన జీవించడము ద్వారా).

15. స్తుతి మరియు ఘనతకు పాత్రుడైన యున్న ఆ ఏకైక వ్యక్తి ఎవరు?

(మత్తయి 4:10) (ప్రభువైన దేవుడు ఒక్కడే).

16. యేసు యొక్క శోధనంతరము దేవదూతలు సేవ చేయడమును బట్టి దేవుని యొక్క స్వభావమును గూర్చి నేర్చుకొనునదేమిటి?

(మత్తయి 4:11) (దేవుడు ఎన్నటికి చేయి విడేచేవాడు కాదు).

## 31. సేనాదయ్యము పట్టిన మనుష్యుడు

## మార్కు 5:1-20

**మార్కు 5**

1. వారా సముద్రమునకు అద్దరినున్న గెరాసేనుల దేశమునకు వచ్చిరి
2. ఆయన దోనె దిగగానే, అపవిత్రాత్మ పట్టిన వాడొకడు సమాధులలో నుండి వచ్చి. ఆయన కెదురు పడెను.
3. వాడు సమాధులలో వాసము చేసెడివాడు సంకెళ్లతోనైనను ఎవడును వాని బంధింపలేక పోయెను.
4. పలుమారు వాని కాళ్లకును చేతులకును సంకేళ్లవేసి బంధించినను, వాడు ఆ చేతి సంకెళ్లు తెంపి, కాలి సంకెళ్లను తుత్తు నియలుగా చేసెను గనుక ఎవడును వానిని సాధు పరచలేక పోయెను.
5. వాడు ఎల్లప్పడును రాత్రింబగళ్లు సమాధులలోను కొండలలోను కేకలు వేయుచు, తన్ను తాను రాళ్లలో గాయపరచుకొనుచు నుండెను.
6. వాడు దూరము నుండి యేసును చూచి, పరుగెత్తికొని వచ్చి. ఆయనకు నమస్కారము చేసి.
7. యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేరట నీకు ఆన బెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను.
8. ఎందుకనగా ఆయన - అపవిత్రాత్మ, యీ మనుష్యుని విడిచి పొమ్మని వానితో చెప్పెను.
9. మరియు ఆయనే - నీ పేరేమని వాని నడుగగా వాడునా - పేరు సేన, యేలయనగా మేము అనేకులమని చెప్పి.
10. తమ్మును ఆ దేశములో నుండి తోలివేయవద్దని ఆయనను మిగుల బతిమాలుకొనెను.
11. అక్కడ కొండ దగ్గర పందుల పెద్దమంద మేయుచుండెను.
12. గనుక - ఆ పందులలో ప్రవేశించునట్లు మమ్మును వాటియొద్దకు పంపుమని, ఆ దయ్యములు ఆయనను బతిమాలుకొనెను.
13. యేసు వాటికి సెలవియ్యగా ఆ అపవిత్రాత్మలు వానిని విడిచి పందులలో ప్రవేశించెను, ప్రవేశింపగా ఇంచు మించు రెండు వేల సంఖ్య గల ఆ మంద ప్రపాతము నుండి సముద్రపుదారిని వడిగా పరుగెత్తికొని పోయి. సముద్రములో పడి ఊపిరి తిరుగకచచ్చెను.
14. ఆ పందులు మేపు చున్నవారు పారి పోయి పట్టణములోను గ్రామములు ఆ సంగతి తెలియజేసిరి.
15. జనులు జరిగినది చూడ వెళ్లి యేసునొద్దకు వచ్చి సేన అను దయ్యములు పట్టినవాడు బట్టలు ధరించు కొని స్వస్థచిత్తుడై కూర్చుండియుండుట చూచి భయపడిరి.
16. జరిగినది చూచినవారు దయ్యములు పట్టినవానికి కలిగిన స్థితియు పందుల సంగతియు ఊరి వారికి తెలియ జేయగా
17. తమ ప్రాంతములు విడిచిపొమ్మని వారాయనను బతిమాలు కొన సాగిరి.
18. ఆయన దొనెయెక్కినప్పడు, దయ్యములు పట్టిన వాడు ఆయన యొద్ద తన్నుండనిమ్మని ఆయనను బతిమాలుకొనెను గాని.
19. ఆయన వానికి సెలవియ్యక - నీవు నీ యింటి వారి యొద్దకు వెళ్లి ప్రభువు నీయందు కనికరపడి, నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పమనెను.
20. వాడు వెళ్లి యేసు తనకు చేసిన వన్నియు దెకపొలిలో ప్రకటింపనారంభింపగా అందరు ఆశ్చర్యపడిరి.

## 31. సేనాదయ్యము పట్టిన మనుష్యుడు (మార్కు 5:1-20)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** యేసు ప్రజలకు బోధించడము పూర్తయిన తరువాత ఆయన తన శిష్యులతో కూడ గలలయ సముద్రపు అద్దరికి పోవలెనని నిశ్చయించుకొనెను వారు సముద్రము మీద ప్రయాణము చేయుచుండగా పెద్ద తుఫాను రేగి అలలు వారు యున్న దోనె మీద కొట్టి నందున దోనె నిండిపోయెను. ఆసమయములో యేసు తన నోటి మాట చేత గాలిని గద్దించి తుఫానును నిమ్మళ పరిచెను. అప్పడు ఆయన శిష్యులు వారి బోధకుడు నిజముగా దేవుని కుమారుడని ముఖాముఖిగా చెప్పకొనిరి. వారు సముద్రమపు అద్దరికి చేరుకొనిరి, అద్దరిన వారు నూతన సవాలును ఎదుర్కొనిరి అదేమనగా సేనా దయ్యము పట్టిన వ్యక్తి.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

దురాత్మల మీద యేసు అధికారము గలవాడని అర్ధము చేసుకొనుట.

యేసు అందరిపట్ల సాతాను బందకాల్లో ఉన్న వారి పట్ల కూడా దయ గల వాడని గ్రహించుట.

యేసు సర్వోన్నతుడైన దేవుడు మరియు మన జీవితాలకు ప్రభువని గుర్తించుట.

**<u>తీరు, విదము : ATTITUDE :-</u>**

అందరి పట్ల దయకలిగి యుండుట, అందరు రక్షింపబడము చూడవలెననే కోరిక కలిగి యుండుట.

దేవుని శక్తి యందు నమ్మకముంచవలసిన దానికి బదులుగా ఈ లోకములోని దురాత్మలకు

భయపడకూడదు, దురాత్మల శక్తి కంటే గొప్ప శక్తి గల వాడు మన దేవుడు.

**<u>కార్యాలు : ACTION :-</u>**

దురాత్మలను యేసు నామములో బందించుట.

జీవితాలను మార్చ గల యేసు శక్తిని ఇతరులకు బహుకరణ చేయుట

మన జీవితాలకు ప్రభువునుగా యేసుకు అప్పగించుకొనుట.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగం :-</u>**

అపో॥ కా 3:16 "ఆయన నామ మందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగి యున్న వీనిని బలపరచెను, ఆయన వలన కలిగిన విశ్వాసమే మీ అందరి యొదుట వీనికి ఈ పూర్ణ స్వస్థత కలుగజేసెను."

**<u>ధ్యాన్యము కొరకైన వాక్యబాగాలు:-</u>**

లూకా 10:17-20, అపో॥ కా 3:11-16, 19:13-17, యాకోబు 2-19.

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. యేసు సముద్రపు అద్దరిని వున్న గెరా సేనుల దేశమునకు వచ్చినపుడు యేసును ఎదుర్కొనడానికి వచ్చినది ఎవరు?
   (మార్కు 5:2) (సేనా దయ్యము పట్టినవాడు)
2. ఈ వ్యక్తి గురించిన అసాదారణమైన విషయము ఏమిటి?
   (మార్కు 5:3-5)
3. యేసునకు ఆ దయ్యము పట్టిన వాని యొక్క ప్రతి స్పందన ఏమిటి?
   (మార్కు 5:6-7, 10)
4. దయ్యము గుర్తించిన యేసు యొక్క వాస్తవికత ఏమిటి?
   (మార్కు 5:7)
5. ఆ దయ్యాలు యేసును అడిగినదేమిటి?
   (మార్కు 5:7, 10, 12)
6. దయ్యాలు తనను విడిచిపోయిన తరువాత ఆ వ్యక్తి యేసు దగ్గర ఏమి చేసెను?
   మార్కు 5:15
7. సేనా దయ్యము పట్టిన వాడు స్వస్థచిత్తుడైనపుడు మా ప్రాంతమును విడిచి పొమ్మని ఆగెరాసేనుల దేశము వారు ఎందుకు యేసు పై తిరుగుబాటు చేసిరి?
   (మార్కు 5:15) (వారందరు భయముతో నిండి యుండిరి)
8. స్వస్థచిత్తుడైన ఆ వ్యక్తి యేసుని ఏమని బ్రతిమాలుకొనెను?
   (మార్కు 5:18) (తన యేసు తోకూడా తన్నుండమ్మని)
9. ఆ వ్యక్తిని ఏమి చేయమని యేసు చెప్పెను?
   (మార్కు 5:19) (నీ యింటికి వెళ్ళి, ప్రభువు నీ యందు కనికరపడి నీకు చేసిన కార్యాములన్నిటిని తెలియ జేయమని చెప్పెను).

**చర్చనీయాంశాలు:-**

1. యేసు సర్వోన్నతుడైన దేవుని కుమారుడు అనే మాట యొక్క అర్థమేమిటి? నీ కొరకు వ్యక్తిగతంగా దానిని ఎలా అర్థం చేసుకొంటావు?
   (మార్కు 5:8, 13, 15) (దాని అర్థము ఆయన సర్వశక్తి గల దేవుడు, భూ సంభందమైన పరసంబందమైన వాటి మీద అధికారము గలవాడు).
2. యేసును చూచినపుడు నీ యొక్క స్పందన ఏమిటి?
3. ఈ దయ్యములు పట్టిన వ్యక్తి యందు కనబరచబడిన యేసు దయ నిన్ను ఎలా ప్రోత్సాహపరుస్తుంది?
   (మార్కు 5:9-10, 19)
4. దయ్యాలు మనలను వాటి ఆధీనములో ఉంచుకొనగలవా? అని మీ బలము గలవి?
   (మార్కు 5:4-5)
5. దయ్యాలు తన ఆధీనములో ఉంచుకొన్నట్టుగా మరే ఇతరమైనవి మలను వాటి ఆధీనములో ఉంచుకొంటాయా? (అవును)
6. ఈ పాఠము అపవాది మరియు దయ్యాలను గూర్చి ఏమి సూచిస్తుంది?
   (మార్కు 5:5, యోహాను 10:10)

7. దయ్యాల చేత పట్టుబడినపుడు కూడ దయ్యపు ఆత్మలకు ఎందుకు మనము భయపడకూడదు?
   (మార్కు 5:6-8) లూకా 10:17-18, యోహాను 16:11, కొలొస్స 2:15 కూడా ధ్యానించండి).
8. క్రీస్తు ద్వారా మనము ఏ అధికారము కలిగి యున్నాము?
   (లూకా 10:17, 20) (ఎఫెసీ 1:20-22, 2:6 ధ్యానించండి)
9. మార్కు 5:9 చెప్పచున్నది “ఆయన వాటికి అనుమతిచ్చెనని” ఈ వివరణ నుండి మనము ఏమి నేర్చుకొనవచ్చు?
   (అపవాది మరియు యోబు విషయము గమనించగలము అపవాది మరియు ప్రతి దురాత్మ దేవునికి జవాబివ్వవలెను).
10. యేసును ప్రభువైన దేవునిగా గుర్తించినప్పటి నుండి నీ జీవితములో కలిగిన పలు రకాలైన మార్పు లేమిటి?
   (మార్కు 5:2-5, 15)
11. నీ జీవితములో కలిగిన మార్పును బట్టి ప్రజల నుండి ఎదురైన ప్రతి స్పందన ఏమిటి?
12. మన జీవితములో ప్రభువు తన కార్యల ద్వారా తన పరిచర్యకు అనుగ్రహించిన అవకాశాలు ఏమిటి?
   (మార్కు 5:19-20)
13. దయ్యముల నుండి విడుదల పొందిన వ్యకి యేసు తనతో కూడా నిరాకరించెను దాని బదులుగా అతనిని ఏమి చేయమని చెప్పెను?
   (మార్కు 5:18-19)
14. ఏదైనా చేయమని దేవుడు అడిగితనప్పడు మనం ఎలా స్పందించాలి?
   (మార్కు 5:19)
   (దేవుని సూచనలకు తప్పక విధేయులు అవ్వాలి) (రోమా 8:28 చూడండి)
15. ఎవరు సువార్తను మోసికొని వెళ్ళగలరు?
   (మార్కు 5:2, 20) (అందరూ, వారు దయ్యాలు పట్టిన వారైన కూడా)

## 32. విత్తువాని ఉపమానము

## మార్కు 4:1-20

**మార్కు 4**

1. ఆయన సముద్ర తీరమున మరల బోధింప నారంభింపగా, బహు జనులాయన యొద్దకు కూడి వచ్చి యున్నందున ఆయన సముద్రములో ఒక దోనెయెక్కి కూర్చుండెను జనులందరు సముద్రతీరమున నేల మీద నుండిరి.
2. ఆయన ఉపమాన రీతిగా చాల సంగతులు వారికి బోదించుచు తన బోధలో వారితో ఇట్లనెను.
3. వినుడి ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలు వెళ్లెను.
4. వాడు విత్తు చుండగా కొన్ని విత్తనములు త్రోవ ప్రక్కను పడెను పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను.
5. కొన్ని చాల మన్నులేని రాతినేలను పడెను; అక్కడ మన్నలోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెను.
6. సూర్యుడు ఉదయింపగానే అవి మాడి, వేరులేనందున ఎండిపోయెను.
7. కొన్ని ముండ్లపొదలో పడెను; ముండ్ల పొదలు ఎదిగి వాటిని అణచివేసెను గనుక అవి ఫలింపలేదు.
8. కొన్ని మంచి నేలను పడెను, అవి మొలిచి పెరిగి పైరై ముప్పదంతలుగాను అరువదంతలుగాను నూరంతలుగానూ ఫలించెను.
9. వినుటకు చెవులుగలవాడు వినును గాక అని చెప్పెను.
10. ఆయన ఒంటరిగా ఉన్నప్పడు పండ్రెండు మంది శిష్యులతో కూడా ఆయన చుట్టు ఉండినవారు ఆ ఉపమానమును గూర్చి ఆయన నడిగిరి.
11. అందుకాయన - దేవుని రాజ్యమర్మము తెలిసికొనుట మీకు అనుగ్రహింపబడియున్నది గాని
12. వెలుపలనుండువారు ఒక వేళ దేవుని వైపు తిరిగి పాపక్షమాపణ పొందుదురని, వారు చూచుటకైతే చూచియు కనుగొనకను. వినుటకైతే వినియు గ్రహింపకయు నుండుటకను అన్నియు ఉపమాన రీతిగా వారికి బోధింపబడుచున్న వారితో చెప్పెను.
13. మరియు - ఈ ఉపమానము మీకు తెలియలేదా; ఆలాగైతే ఉపమాములన్నియు మీకేలాగు తెలియుననెను.
14. విత్తువాడు వాక్యము విత్తుచున్నాడు త్రోవ ప్రక్క నుండు వారెవరనగా వాక్యము వారిలో విత్తబడును గాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్య మిత్తికొనిపోవును.
16. అటువలె రాతి నేలను విత్తబడిన వారెవరనగా, వాక్యము విని సంతోషముగా అంగీకరించువారు.
17. అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను, కలుగగానే వారు అభ్యంతరపడుదురు.
18. ఇతరులు ముండ్ల పొదలలో విత్తబడినవారు!
19. వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములను, ధనమోసమును మరి ఇతరమైన అపేక్షలను, లోపల చొచ్చి, వాక్యమును అణచివేయుటవలన అది నిష్ఫలమగును.
20. మంచి నేలను విత్తబడిన వారెవరనగా వాక్యము విని దానిని అంగీకరించి ముప్పదంతలుగాను అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించువారని చెప్పెను.

## 32. విత్తువాని ఉపమానము (మార్కు 4:1-20)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** దేవుని రాజ్యమును గురించి బోధించుటకు యేసు ఉపమానములను ఉపయోగించెను. ఈ ఉపమానములో యేసు చాలా ప్రాముఖ్యమైన విషయాన్ని ప్రతిరోజు మనము ఉపయోగించేదానిని తీసుకొని బోధించెను. ఈ విషయములో అనుసరించే ప్రతిది కూడా చాలా ప్రత్యేకమైనది. విత్తనము, త్రోవ, రాళ్ళు మరియు ముళ్ళు మొదలగునవి. వీటన్నిలో విత్తనము మొలచి ఎదుగునట్లు దేవుడు సమకూర్చెను.

**గురి, ఆశయాలు : GOALS :-**

**జ్ఞానము : KNOWLEDGE :-**

దేవుని వాక్యము విత్తనము నాటబడిందని అర్థం చేసుకొనుట.
మన జీవితాలలో దేవుని వాక్యము సళువుగా మనము అనుమతించే వాటన్నింటిని ఎలా బయటకు తోసివేస్తుందనే వాస్తవాన్ని గ్రహించుట.
దేవుని వాక్యపు శక్తి జీవితాన్ని సృష్టించుటలో పట్టుకొంటుంది.

**తీరు, విధము : ATTITUDE :-**

దేవుని వాక్యము దేవుడు మనకను గ్రహించిన నిధి.
మనలో ఫలాలు ఉత్పత్తి చేయుటకు దేవుని వాక్యమును వాడుకొనుటలో సంతోషించుట.

**కార్యాలు : ACTION :-**

మన జీవితాలను భద్రపర్చుకొనుటకు దేవుని వాక్యమును జాగ్రత్తగా వినుట.
వ్యవసాయకుడు విత్తు విత్తనము వలె ఆయన మనకు గ్రహించి దేవుని వాక్యమును విస్తరింపజేయుట.

**జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగం :-**

2 తిమోతి 3:16 "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనమును, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది."

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-**

యెషయా 55:10-11, యోహాను 8:31-32, I థెస్స 2:13,
2 తిమోతి 2:15, I పేతురు 4:11.

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. ఎందుకు యేసు ఉపమానాలు చెప్పెను? (మత్తయి 4:11-12)
2. ఈ ఉపమానము వ్యవసాయకుడు ఏమి చేయును? మరియు ప్రాతినిధ్యము వహించునది ఎవరు?
   (మత్తయి 4:3)
3. చల్లిన విత్తనాలు ఎక్కడెక్కడ పడ్డాయి?
   (మత్తయి 4:4-8)
4. త్రోవలో విత్తబడడము అనగా ఏమిటి ? త్రోవలో పడిన విత్తనాలుకు ఏమి జరిగింది?
   (మత్తయి 4:4, 15)
5. రాతి నేలను విత్తబడడమనగా నేమి వాటికి ఏమిటి జరిగింది?
   (మత్తయి 4:5-16, 17)
6. ముళ్ళ పొదలలో విత్తబడడమనగా నేమి ఏమి జరిగింది?
   (మత్తయి 4:7-19) (I తిమో 6:9-10, మత్త 6:33-34 కూడా ద్యానించండి)
7. మంచి నేలను విత్తబడిన విత్తనాలకు ఏమి జరిగింది? అవి ఎలా ఉన్నాయి?
   (మత్తయి 4:8, 20)
8. ఈ ఉపమానములోని విత్తనము మన వాస్తవ జీవితము లోని ప్రాతినిధ్యం ఏమిటి?
   (మత్తయి 4:14) (విత్తనమనగా దేవుని వాక్యము).

**చర్చనీయాంశాలు :-**

1. విశ్వాసులముగా మనకు ఉపమానాలు ఏలా సహాయకరంగా ఉంటాయి?
2. దేవుని వాక్యమనే విత్తనాన్ని ఇతరుల జీవితాలలో ఎలా విత్తగలము?
   (మత్తయి 4:3)
3. రాతినేలను, త్రోవ ప్రక్కను, ముళ్ళ పొదలలో మరియు మంచి నేలను విత్తబడిన ప్రజల యొక్క వివిధమైన రకాలు ఏమిటి?
4. పక్షులు వచ్చి సులువుగా తిని వేసినట్లు ప్రజలు ఏవిధంగా దేవుని వాక్యన్ని తిరస్కరిస్తున్నారు? త్రోవ ప్రక్కన పడిన విత్తనాలకు సంబవించిన పరిస్థితి నుండి పై ప్రశ్నకు ద్యానము చేయ వలసివుంది.
5. మానవ జీవితాలలో దేవుని వాక్యము వృద్ధి పొందకుండునట్లు ఏ విధమైన వాటికి వారు అనుమతి ఇస్తున్నారు అప్పడు వారికి ఏమి జరుగుంది?
   (మత్తయి 4:17)
6. ముళ్ళ పొదల మధ్య విత్తబడిన విత్తము వలె పోట్టి వాటికి వారి జీవితో అనుమత్తినిస్తున్నారు?
   (మత్తయి 4:18-19)
7. వీటి వలన మన జీవితములో పొందే ఫలితము?
   (మార్కు 4:19)
8. దేవుని వాక్యపు నిదిని మనము ఎలా భద్రపర్చుకొనుచున్నాము?
   (మార్కు 4:12)
9. మంచి విత్తనము వలె ఉండాలంటే ఎలాగు మనము దేవుని వాక్యాన్ని అన్వయించుకోవాలి?
   (మార్కు 4:20)

## 33. ఐదువేల మందికి ఆహారము మరియు నీళ్ల మీద నడుచుట
## మార్కు 6:30-56

**మార్కు 6**

30. అంతట ఆపొస్తులుల యేసు నొద్దకు కూడి వచ్చి తాము చేసినవన్నియు బోధించినవన్నియు ఆయనకు తెలియ జేసిరి.

31. అప్పుడాయన - మీరే కాంతముగా అరణ్య ప్రదేశమునకు వచ్చి కొంచెము సేపు అలసట తీర్చుకొనుడని చెప్పెను; ఏలమనగా అనేకులు వచ్చుచు పోవుచు నుండి నందున, భోజనము చేయుట కైనను వారికి అవకాశము లేకపోయెను.

32. కాగా వారు దోనె యెక్కి అరణ్య ప్రదేశమునకు ఏకాంతముగా వెళ్లిరి.

33. వారు వెళ్లుచుండగా జనులు చూచి, అనేకులాయనను గుర్తెరిగి. సకలపట్టణముల నుండి అక్కడికి కాలినడకను పరుగెత్తి వారికంటె ముందుగా వచ్చిరి.

34. గనుక యేసు వచ్చి ఆ గొప్ప జనసముహమును చూచి వారు కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నందున వారి మీద కనికరపడి వారికి అనేక సంగతులను బోధింపసాగెను.

35. చాల ప్రొద్దు పోయిన తరువాత ఆయన శిష్యులాయన యొద్దకు వచ్చి - ఇది అరణ్య ప్రదేశము ఇప్పడు చాలా ప్రొద్దుపోయినది.

36. చుట్టు పట్ల ప్రదేశములకును గ్రామములకును వారు వెళ్లి భోజనమునకేమైనను కొనుక్కొనుటకు వారిని పంపివేయుమని చెప్పిరి.

37. అందుకాయన - మీరు వారికి భోజనము పెట్టుడనగా వారు - మేము వెళ్లి యిన్నూరు దేనారముల రొట్టెలు కొని వారికి పెట్టుదుమా అని ఆయన నడిగిరి.

38. అందుకాయన - మీయొద్ద ఎన్ని రొట్టెలున్నవి? పోయి చూడుమాని వారితో చెప్పెను.

39. వారు చూచి తెలిసికొని - అయిదు రొట్టెలును రెండు చేపలునున్నవనిరి అప్పడాయన - పచ్చిక మీద అందరు పంక్తులు పంక్తులుగా కూర్చుండ వలెనని వారికాపింపగా.

40. వారు నూరేసి మంది చొప్పనను ఏబదేసి మంది చొప్పనను పంక్తులు తీరి కుర్చుండిరి.

41. అంతట ఆయన ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని ఆకాశము వైపు కనులెత్తి ఆశీర్వదించి. ఆ రొట్టెలు విరిచి, వారికి వడ్డించుటకు తన శిష్యులకిచ్చి, ఆ రెండు చేపలను అందరికిని పంచి పెట్టెను.

42. వారందరు తిని తృప్తి పొందిన తరువాత మిగిలిన చేపలను

43. రొట్టె ముక్కలును పండ్రెండు గంపెళ్లు ఎత్తిరి.

44. ఆ రొట్టెలు తినిన వారు అయిదు వేల మంది పురుషులు

45. ఆయన జనసముహమును పంపివేమునంతలో, దోనెఎక్కి అద్దరినున్న బేత్సయిదాకు ముందుగా వెళ్లుడని ఆయన తన శిష్యులను వెంటనే బలవంతము చేసెను.

46. ఆయన వారిని వీడుకొలిపి, ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లెను.

47. సాయంకాలమైనప్పడు ఆదోనె సముద్రము మధ్య ఉండెను ఆయన ఒంటరిగా మెట్టనుండెను.

48. అప్పడు వారికి గాలి ఎదురైనందున దోనె నడిపంచుటలో వారు మిక్కిలి కష్టపడుచుండగా ఆయన చూచి, రాత్రి ఇంచు మించు నాలుగవ జామున సముద్రము మీద నడుచుచు వారి యొద్దకు వచ్చి, వారిని దాటిపోవలెనని యుండెను.

49. ఆయన సముద్రము మీద నడుచుట వారు చూచి, భూతమని తలంచి కేకలు వేసిరి.
50. అందరు ఆయనను చూచి తొందరపడగా వెంటనే ఆయన వారిని పలుకరించి ధైర్యము తెచ్చుకొనుడి, నేనే భయపడకుడని చెప్పెను.
51. తరువాత ఆయన దోనె యెక్కి వారి యొద్దకు వచ్చినప్పుడు గాలి అణగెను; అందుకు వారు తమలో తాము మిక్కిలి విభ్రాంతి నొందిరి.
52. అయినను వారి హృదయము కఠినమాయెను గనుక వారు రొట్టెలను గూర్చిన సంగతి గ్రహింపలేదు.
53. వారు అవతలకు వెళ్లి గెన్నేసరెతు దగ్గర ఒడ్డుకు వచ్చిదరి పట్టిరి.
54. వారు దోనె దిగగానే జనులు ఆయనను గురుతుపట్టి.
55. ఆ ప్రదేశమందంతట పరుగెత్తికొనిపోయి ఆయనయున్నాడని వినిన చోటునకు రోగులను మంచముల మీద మోసికొని వచ్చుటకు మొదలు పెట్టిరి.
56. గ్రామముల లోను పట్టణములలోను పల్లెటూళ్లలోను ఆయన యెక్కడెక్కడ ప్రవేశించెనో అక్కడి జనులు రోగులను సంతవీధులలో ఉంచి, వారిని ఆయన వస్త్రపు చెంగు మాత్రము ముట్టనిమ్మని ఆయనను వేడుకొనుచుండిరి. ఆయనను ముట్టిన వారందరు స్వస్థతనొందిరి.

## 33. 5000 ల మందికి ఆహారం మరియు నీళ్ళ మీద నడుచుట
## (మార్కు 6:30-56)
## ద్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** యేసు తన శిష్యులను ఇద్దరిద్దరిని బోధించుటకు, స్వస్థ పరచుటకు, దయ్యములను వెళ్లగొట్టుటకు పంపివేసెను. వారు తిరిగి వచ్చేటప్పుడు గొప్ప జన సమూహము యేసుతో ఉండడానికి కూడి వచ్చిరి. శిష్యులు మరియు ఆ జనసమూహము యేసుతో గడిపినపుడు వారు అలసిపోయి ఉన్నారని విశ్రాంతి నిమిత్తము వారిని పంపివేయతలంచెను. ఎలాగైనప్పటికి, యేసుతో ఉన్న ఆ జన సమూహము ఆకలి గొని యుండిరి. వారు ఎవ్వరు కూడా వారితో ఆహారము ఏమియు తెచ్చుకొనలేదు. యేసు ప్రజల యెడల దయ కలిగియుండెను. అద్భుతంగా ఆ జన సమూహమంతయు తిని, తృప్తి పొంది మిగుల్చునంతగా వారికి ఆహరమును సమకూర్చెను. ఆ జనసమూహము వెళ్ళిపోయిన తరువాత యేసు తన శిష్యులతో ఆయన మిస్సయా యని విశ్వాసము మరియు ఆయన దేవుని కుమారుడు అనే విషయము గురించి బోధించడము కొనసాగించెను.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

యేసు అన్నింటి మీద శక్తి గల వాడని గ్రహించుకొనుట.

యేసు మనపట్ల దయార్ధ హృదయము గలవాడని తెలుసుకొనుట.

అది చిన్నదైనను పెద్దదైనను ఆయన గొప్పచేతి క్రింద ఉన్న వనే వాస్తవాన్ని గ్రహించుట.

**<u>తీరు, విదము : ATTITUDE :-</u>**

అవసరతలతో, బాధలలో మరియు భయాలలో మనతో ఉండే యేసు నందు విశ్వాసముంచుట.

దేవుడు అడిగిన దానిని చేయాలని బోధించాలనే ఇష్టత హృదయమందు కలిగి యుండు.

**<u>కార్యాలు : ACTION :-</u>**

అసాధ్యకరమైన పరిస్థితులలో ఉన్నప్పడు యేసు వైపు చూచుట.

మన ప్రతి అవసరతలకు మరియు ప్రతి పరిస్థితులలో పరిపూర్ణత అనుగ్రహించు ప్రభువైన యేసుపై ఆధారపడుట.

**<u>జ్ఞావక ముంచు కొనవలసి వాక్య బాగం :-</u>**

కొలొస్స 1:16-17 “ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమి యందున్నవియు, దృశ్యమైనది గాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసనముపైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను. అధికారులైనను, సర్వమును ఆయన యందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు, ఆయనే సమస్థమునకు ఆధారభూతుడు”.

**<u>ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-</u>**

యోహాను 1:13-16, యోహాను 6:30-35, ఎఫెసీ 1:19-23

కొలొస్స 1:15-23, I పేతురు 5:6-7.

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. యేసు తన శిష్యులను తీసుకొని ఎక్కడికి వెళ్ళాడు? ఎందుకు?
   (మార్కు 6:31)
2. యేసు శిష్యులు వారిని విడిచి పోవడము చూచినప్పడు ఆ ప్రజలు ఏమి చేయాలని చేసి యుండిరి?
   (మార్కు 6:33)
3. ఆ జన సమూహమును చూచినపుడు యొక్క స్పందన ఏమిటి?
   (మార్కు 6:34)
4. యేసునకు తన శిష్యులు ఇచ్చిన సలహా ఏమిటి?
   (మార్కు 6:35-36)
5. ఆ జన సమూహమునకు ఆహారము పెట్టుడి యేసు శిష్యులకు చెప్పినపుడు వారిలో కలిగిన అనుమానము ఏమిటి?
   (మార్కు 6:37)
6. యేసు తన శిష్యులకు ఏమి చేయవలెనని చెప్పెను?
   (మార్కు 6:37) (జనసమూహమునకు ఆహారము పెట్టుడి)
7. ఆ సమయములో వారికి లభించిన ఆహారము ఏమిటి? అక్కడ ఉన్న జన సమూహము ఎంత?
   (మార్కు 6:38, 44) (స్త్రీలు, పిల్లలు కాక 5000ల మంది పురుషులు).
8. మరి అధనపు ఆహారము ఎక్కడి నుండి వచ్చింది?
   (మార్కు 6:42)
9. ఆహారము తిన్న తరువాత ఆ ప్రజల స్పందన ఏమిటి?
   (మార్కు 6:42)
10. ఆ సాయంకాల సమయమందు యేసును, తన శిష్యులను ఎక్కడికి వెళ్ళిరి?
    (మార్కు 6:45-46)
11. ఆ శిష్యులు ఆ రాత్రి అంతయు ఏమి చేసిరి?
    (మార్కు 6:47-48)
12. యేసు వారి యొద్దకు ఎలా వచ్చెను? అప్పడు ఆ ప్రజల స్పందన ఏమిటి?
    (మార్కు 6:48-50)
13. ఆ ప్రజలకు యేసు ఏమి చెప్పెను?
    (మార్కు 6:50)
14. శిష్యులతో కూడా యేసు ఓడ నెక్కినపుడు ఏమి జరిగింది?
    (మార్కు 6:51)
15. అంతలోనే ఆ శిష్యులు అద్భుతంగా అంతమందికి ఆహారము పెట్టిన ఆ యేసులో గొప్ప తనాన్ని ఎందుకు అర్ధము చేసుకొనలే పోయిరి?
    (మార్కు 6:52) (వారి హృదయము కఠినమాయెను)
16. యేసును ఆయన శిష్యులను గెన్నెసరెతుకు వచ్చినపుడు ఏమి జరిగింది?
    (మార్కు 6:54-56)

17. ఎంత మంది ప్రజలు స్వస్థత నొందిరి?
(మార్కు 6:56) (ఆయన ముట్టిన వారందరు).

**చర్చనీయాంశాలు :-**

1. విశ్రాంతి కొరకు ఏకాంత స్థలాలలో నీవు నెమ్మది సమయాలను కలిగియున్నావా?
(మార్కు 6:32)
2. ప్రజలు మన యొద్దకు వచ్చినపుడు వారి పట్ల మన స్పందన లేక వైఖరి ఏమిటి?
(మార్కు 6:34-37)
3. అసాధ్యకరమైన సమస్యలలో ఉన్నప్పడు నీవు దేవునికి ఎలా స్పందిస్తావు?
(మార్కు 6:37-41, 50-51)
4. మనము కలిగియున్న కొంచెం గురించి ఈ పాఠము మనకు ఏమి చెప్పచున్నది?
(మార్కు 6:38-41)
5. శిష్యులు కలిగియున్న దాని కంటే నీవు ఎక్కువ కలిగియున్నావా? దేవుడు అడిగిన వన్నియు చేయడానికి అది సరి పోతుందా?
6. ప్రజలు ఏరకమైన అవసరతలు కలిగి యున్నారు?
7. యేసు ప్రార్థించడానికి ఎందుకు కొండపైకి వెళ్ళాడు? మరియు మన జీవితాలకు అది కల్పించు ప్రయోజనము ఏమిటి?
(మార్కు 6:46)
8. పెను గాలికి వ్యతిరేకంగా శిష్యులు ఎదుర్కొన్నట్టుగా మన జీవితములో మనము ఎదుర్కొనే కొన్ని సవాళ్ళు ఏమిటి?
(మార్కు 6:48)
9. మన జీవితాల్లో యేసు మనకొరకు కలిగిన్న శక్తి ఏమిటి?
(మార్కు 6:50-51)
10. భయంకరమైన పరిస్థితులు ఎదురైనపుడు సహాయము కొరకు యేసును నీవు ఆహ్వానిస్తున్నావు?
11. శిష్యుల వలె, ఏయే విషయల్లో మన హృదయాలు కఠినమవుతున్నాయి?
(మార్కు 6:52)
12. ఈ పాఠములో యేసు చేసిన సహాయాలను క్రోడీకరించుము?
13. నీవు స్వస్థతావసరము ఏమిటి?
14. దేని యేసు మనలను బాగు చేయాలనుకొంటున్నాడు మరియు ఆయన ఏమి చేయ సామర్థ్యము గలవాడు?
(మార్కు 6:56).

## 34. కుష్ఠరోగము, వంగిపోయిన నడుము గల స్త్రీ బాగుపడుట

## లూకా 17:11-19, 13:10-17

**లూకా 17**

11. ఆయన యెరూషలేమునకు ప్రయాణమై పోవుచు సమరయ గలిలయల మధ్యగా వెళ్లుచుండెను.
12. ఆయన యొక గ్రామములోనికి వెళ్లుచుండగా పదిమంది కుష్ఠ రోగులు ఆయనకు ఎదురుగా వచ్చి దూరమున నిలిచి.
13. యేసు ప్రభువా, మమ్ము కరుణించమని కేకలు వేసిరి.
14. ఆయన వారిని చూచి - మీరు వెళ్లి మిమ్మును యాజకులకు కనుపరచుకొనుడని వారితో చెప్పెను. వారు వెళ్లుచుండగా, శుద్ధులైరి.
15. వారిలో ఒకడు తనకు స్వస్థత కలుగుట చూచి
16. గొప్ప శబ్ధముతో దేవుని మహిమ పరచుచు, తిరిగి వచ్చి ఆయనకు కృతాజ్ఞతాస్తుతులు చెల్లించుచు ఆయన పాదముల యొద్ద సాగిలపడెను, వాడు సమరముడు.
17. అందుకు యేసు - పదిమంది శుద్దలైరి కారా ఆతొమ్మండుగురు ఎక్కడ?
18. ఈ అన్యుడు తప్ప దేవుని మహిమ పరచుటకు తిరిగి వచ్చిన వాడెవడును అగపడలేదా అని చెప్పి.
19. నీవు లేచిపొమ్ము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని వానితో చెప్పెను.

**లూకా 13:10-17**

10. విశ్రాంతిదినమున ఆయన యొక సమాజమందిరములో బోధించుచున్నప్పడు.
11. పదునెనిమిది ఏండ్లనుండి బలహీన పరచు దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను ఆమె నడుము వంగిపోయి యెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను.
12. యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి - అమ్మా, నీ బలహీనత నుండి విడుదల పొంది యున్నావని ఆమెతో చెప్పి.
13. ఆమె మీద చేతులుంచగానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమ పరచెను.
14. యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందున ఆ సమాజ మందిరపు అధికారి కోపముతో మండిపడి, జనసమూహమును చూచి, పని చేయదగిన ఆరు దినములు కలవు గనుక ఆదినములలోనే వచ్చి స్వస్థతపొందుడి, విశ్రాంతిదినమందు రావద్దని చెప్పెను.
15. అందుకు ప్రభువు - వేషధారులారా, మీలో ప్రతివాడును విశ్రాంతి దినమున తన యెద్దునైనను గాడిదనైనను గాడియొద్ద నుండి విప్పితోలు కొనిపోయి, నీళ్లు పెట్టును గదా.
16. ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతి దినమందు ఈ కట్ల నుండి విడిపింపదగదా! అని అతనితో చెప్పెను.
17. ఆయన ఈ మాటలు చెప్పినప్పడు ఆయన నెదిరించిన వారందరు సిగ్గుపడిరి అయితే జన సమూహమంతయు ఆయన చేసిన ఘన కార్యములన్నిటిని చూచి సంతోషించెను.

## 34. స్వస్థ పొందిన కుష్టరోగులు మరియు ఒంగి పోయిన నడుముల స్త్రీ
## (లూకా 17:11-19, 13:10-17)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** యేసు యూదయ సమరయ ప్రాంతములందంతటయు సందర్శించుటకును మరియు బోధించుటకు ఎక్కువ సమయము గడిపాడు. యేసు ప్రయాణించినట్టుగా, ఆయన ప్రజలను స్వస్థ పరిచెను. తండ్రియైన దేవుడు ప్రభువైన యేసు క్రీస్తు దేవుని కుమారుడిగా బలపరచనుడినట్లుగా సూచిస్తుంది, ఆయనను వెంబడించు వారికి తన మహిమను వెల్లడి పరచియున్నాడు. ఈ భూమి మీద కుష్ట రోగులను మరియు ఒంగిపోయిన నడుము గల స్త్రీని బాగుచేయుట యేసు పరిచర్యలోని భాగాలకు ఉదాహరణలు.

**గురి, ఆశయాలు : GOALS :-**

**జ్ఞానము : KNOWLEDGE :-**

యేసు మన భౌతిక శరీరములోని అస్వస్థతను బాగు చేసి ఆత్మీయంగా మన స్థిర పరచువాడని గ్రహించుట.

యేసు ప్రతి దానిని బంధించ శక్తి గల వాడని గుర్తించుట.

**తీరు, విదము : ATTITUDE :-**

పూర్తిగా దేవుని మీద ఆయన వాక్యము మీద విశ్వాసముంచుట.

దేవుడు మన పట్ల జరిగించిన ప్రతి దానిని బట్టి ఆయనకు కృతజ్ఞులుగా ఉండుట.

**కార్యాలు : ACTION :-**

దేవుని యొక్క గొప్పతనమును బట్టి ఆయన ఆశీర్వాదాలను, ఆశ్చర్య కార్యాలను బట్టి వందనాలు చెల్లించుట.

ప్రజలు అప వాది నుండి విడిపంపబడుటకు ప్రభువు ఇచ్చే స్వాతంత్రాన్ని ఆయన చూపేదయను చాటుట.

**జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగం :-**

ఫిలిప్పీ 4:19 “కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పన క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతి అవసరము తీర్చును”.

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-**

యెషయా 53:4, మార్కు 2:17, 2:23-3:6

రోమా 14:5, I కొరింధీ 4:7, 2 కొరింధీ 5:7

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. యేసు యెరూషలేమునకు ప్రయాణమై పోవుచుండగా ఆయనకు ఎదురు పడినది ఎవరు?
   (లూకా 17:12) (పది మంది కుష్ట రోగులు)
2. ఎందుకు పది మంది కుష్ట రోగులు వచ్చారు మరియు వారు ఎందుకు యేసుకు దూరంగా నిలబడ్డారు?
   (లూకా 17:12-13)
3. ప్రభువా మా యందు కనికపడుమని కుష్టరోగులు యేసునుకోరగా ఆయన యొక్క స్పందన ఏమిటి?
   (లూకా 17:14)
4. యేసు చెప్పినది చేయడానికి కుష్టరోగులు విధేయులైనపుడు ఆ పది మంది కుష్ట రోగులకు ఏమి జరిగింది?
   (లూకా 17:14)
5. వారు బాగు పడిన తరువాత వారిలో ఏమి చేశాడు?
   (లూకా 17:15-16)
6. ఇతరుల పట్ల యేసు వ్యవహరించిన వైఖరి యొక్క తీరేమిటి?
   (లూకా 17:16-19)
7. స్వస్థత నొందిన కుష్ట రోగికి యేసు ఏమని చేప్పాడు?
   (లూకా 17:19)
8. ఏ వారాన యేసు వంగిపోయిన నడుము గల స్త్రీని బాగు చేసెను?
   (లూకా 13:10-14) (సబ్బాతు, విశ్రాంతి దినమున)
9. ఆ స్త్రీ ఎంతకాలము నుండి వంగిపోయిన నడుముతో ఉన్నది?
   (లూకా 13:11) (పద్దెనిమిది సంవత్సరాలు)
10. ఆమె ఒంగిపోవడానికి కారణము ఏమిటి?
    (లూకా 13:11,16) (దురాత పట్టినందున)
11. యేసు చేత ఆమె బాగు పడడానికి ఎంతకాలము పట్టింది?
    (లూకా 13:13) (వెంటనే ఆమె బాగుపడెను)
12. ఆ స్త్రీ బాగు పడిన తరువాత ఆమె యొక్క తీరేమిటి?
    (లూకా 13:13) (ఆమె దేవుని స్తుతించింది)
13. యేసు ఆ స్త్రీని బాగు చేసినపుడు సమాజమందిరపు అధికారి యొక్క తీరు ఏమిటి?
    (లూకా 13:14)
14. ఆ అధికారి మండినపుడు యేసు యొక్క స్పందన ఏమిటి?
    (లూకా 13:15-16)
15. యేసు రోగిని స్వస్థపరచడం యొక్క అంత్యర్యము ఏమిటి?

**చర్చనీయాంశాలు:-**

1. జీవితములో సమస్యలు మరియు రోగములను కలిగియున్నప్పుడు మన స్పందన ఏమిటి?
   (లూకా 17:12-13) (ఎపెసీ 3:20 ధ్యానించండి)
2. యేసు స్వస్థ పరచ లేక పోయేటటు వంటి సమయాలేమైన ఉంటాయా?
   (2 కొరింథీ 12:7-10) (అవును)
3. దేవుని నుండి ఆజ్ఞను అందుకొన్నప్పడు మనము ఎట్టి ఏర్పాటు కలిగియుంటాము?
   (లూకా 17:14)
4. ప్రభువు మన ప్రార్ధనలకు జవాబిచ్చినపుడు మన స్పందన ఏమిటి?
   (లూకా 17:15-16)
5. ఈ కాలములో, యేసు సహాయము కావాలనే ఇతరులు లేక విదేశీయులు ఎవరు?
   (లూకా 17:16-18)
6. మన జీవితాల్లో ఎట్టి విశ్వాసాన్ని కలిగి యుండాలి? నీవు ప్రభువు నందు విశ్వాసము గలవానిగా ఉన్నావని ప్రజలకు ఎలా కనబరుచుకొనగలవు?
   (లూకా 17:14)
7. నీ జీవితములో ఎట్టి వంకరి తనాన్ని కలిగి యున్నావు?
8. మన వంకరతనాల్లో యేసు ఏమి చేయ సమర్ధత గలవాడు?
   (లూకా 13:12)
9. ప్రభువు నందు నమ్మకము గలవారు మానవులు (తయారు) కల్పించు చేసిన పద్ధతులను గైకొంటున్నారా? మానవ కల్పిత పద్దతులకు మనము ఎలా స్పందించాలి?
10. అవసరతలో ఉండి స్వస్థతకోరిన ప్రజలపైన మండి పడుచున్నావా?
11. ప్రభువును స్తుతించడానికి లేక సేవ చేయడానికి మనము కలిగియున్న అవకాశము ఏమిటి?
    (లూకా 13:13-16) (అన్ని వేళలా)

## 35. తప్పిపోయిన గొర్రె, పోగొట్టుకొన్న నాణెము మరియు ఒక్కయ్య

## లూకా 15:1-10, 19:1-10

**లూకా 15**

1. ఒకప్పడు సమస్తమైన సుంకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా
2. పరిసయ్యులును శాస్త్రులును అది చూచి - ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని చాల సణుగుకొనిరి.
3. అందుకాయన వారితో ఈ ఉపమానము చెప్పెను.
4. మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి తప్పిపోయినది దొరకు వరకు దానిని వెదక వెళ్లడా?
5. అది దొరకినప్పడు సంతోషముతో దానిని తన భుజము మీద వేసి కొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి.
6. మీరు నాతో కూడా సంతోషించుడి; తపిప్పపోయిన నా గొఱ్ఱె దొరకినదని వారితో చెప్పెనుగదా!
7. అటువలె మారు మనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషము కంటె మారు మనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోక మందు ఎక్కువ సంతోషము కలుగును.
8. ఏ స్త్రీకైనను పది వెండి నాణెములుండగా వాటిలో ఒక నాణెము పోగొట్టు కొంటె ఆమె దీపము వెలిగించి యిల్లు ఊడ్చి అది దొరుకు వరకు జాగ్రత్తగా వెదకదా.
9. అది దొరకినప్పడు తన చెలికత్తెలను పొరుగువారిని పిలిచి నాతో కూడ సంతోషించుడి, నేను పొగొట్టుకొనిన నాణెము దొరికినదని వారితో చెప్పను గదా.
10. అటువలె మారు మనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పచున్నానెను.

**లూకా 19:1-10**

1. ఆయన సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి.
2. దాని గుండా పోవుచుండెను. ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడు.
3. యేసు ఎవరోయని చూడగోరెను గాని, పొట్టివాడై నందున జనులు గుంపుకూడి యుండుటవలన చూడ లేక పోయెను.
4. అప్పుడు యేసు ఆత్రోవను రానై యుండెను గనుక అతడుముందుగా పరుగెత్తి. ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టెక్కెను.
5. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తి చూచి - జక్కయ్య త్వరగా దిగుము నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా.
6. అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను.
7. అందరు అది చూచి - ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బసచెయ వెళ్లెనని చాల సణుగుకొనిరి.
8. జక్కయ్య నిలువబడి - ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను, నేనెవని యొద్ద నైనను అన్యాయముగా దేనినైనను తీసికొనిన యెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను.
9. అందుకు యేసు - ఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది.
10. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

## 35.తప్పిపోయిన గొర్రె, పోగొట్టుకొన్న నాణెము మరియు జక్కయ్య

## (లూకా 15:1-10, 19:1-10)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** దేవునితో ఎలా సత్యసంబందము కలిగి యుండాలో అది అర్థం చేసుకోవడానికి సహాయకరంగా యేసు అనేక ఉపమానాలు చెప్పాడు అనేక ఉపమానాలు విశ్వాసము, పాపపు ఒప్పదల, దేవుని రాజ్యము గురించి తెలియజేయుచున్నావి. ఎలాగైనప్పటికి, ఉపమానాలన్నియు విషయము తెలుపుటకు ఉపయోగించబడినవి. తప్పిపోయిన గొర్రె, పోగొట్టుకొన్న నాణెం మొదలగు ఉమానాలలో, నశించేవారిపట్ల ఆయన యొక్క ప్రేమ ఏమిటో దేవుడు ఒక పటము లాగా చూపించాడు. జక్కయ్య జీవితము తారసపడినపుడు యేసులో ఆ ప్రేమ వాస్తవరుని రూఢీపరచబడింది.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

దేవుని ఆశయము మనలను వెతకడము అని అర్థం చేసుకొనుట.

విశ్వాసము మరియు మారు మనస్సుతో ప్రభువు ఆహ్వానమునకు స్పందించాలని గ్రహించుట.

ఎల్లప్పడు మనము ప్రభువైపు తిరగాలి మన గతం ఆయనకు అవసరంలేదని గ్రహించుట.

**<u>తీరు, విదము : ATTITUDE :-</u>**

మన పాపమును బట్టి ఆయన క్షమాపణకొరకు అప్పగించుకొనుట.

తన చేతులు చాపి మనకొరకు వేచి యున్న ఆ ప్రభువైపు తిరుగుట

దేవుని యెదుట విధేయులగుట.

**<u>కార్యాలు : ACTION :-</u>**

విశ్వాసము మరియు పశ్చాత్తాపముతో దేవుని ప్రేమకు విధేయులగుట

పాపము నుండి తిరిగి యేసు వైపు మరలుట.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగం :-</u>**

కీర్తనలు 86:15 ప్రభువా, నీవు దయా దాక్షిణ్యములు గల దేవుడవు దీర్ఘశాంతుడువు కృపా సత్యములతో నిండిన వాడవు.

I యోహాను 1:9 "మన పాపములను మనము ఒప్పకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

**<u>ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-</u>**

అపో॥ కా 26, రోమా 3:10, 2; 6:23, I తిమోతి 1:15-16

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. ఎవరు యేసు చుట్టూ గుమి కూడిరి?
(లూకా 15:1)
2. ధర్మశాస్త్ర భోధకులు మరియు ఎందుకు సణుగుకొనిరి?
(లూకా 15:2)
3. యేసు భోధ ప్రకారంగా నూరు గొర్రెలలో ఒకటికి తప్పిపోయినప్పడు కాపరి దానిని వెదక వెళ్లినపుడు ఏమి జరుగుతుంది?
(లూకా 15:3)
4. గొర్రె దొరికినపుడు కాపరి స్పందన ఏమిటి?
(లూకా 15:8)
5. పోగొట్టుకొన్న నాణెం కొరకు ఆ స్త్రీ ఏమి చేస్తుంది?
(లూకా 15:8)
6. తప్పిపోయిన గొర్రె, పోగొట్టుకొన్న నాణెం విషయములో యేసు పోల్చిన ఆత్మీయ పోలిక ఏమిటి?
(లూకా 15:7, 10)
7. పాపి రక్షింపబడితే పరలోకంలోని ప్రతి స్పందన ఎలా ఉంటుందని యేసు చెప్పాడు?
(లూకా 15:7, 10)
8. జక్కయ్య మరియు అతనికోరిక గురించి?
(లూకా 19:2-3)
9. యేసును చూడడానికి జక్కయ్య ఏమి చేశాడు? ప్రజల ఆలోచనపట్ల యేసు జాగ్రత్త తీసు కొంటాడా?
(లూకా 19:4)
10. జక్కయ్య ఎక్కిన చెట్టు యొద్దకు వచ్చి యేసు ఏమి చేశాడు?
(లూకా 19:5)
11. ఆ సమయములో ప్రజల యొద్ద స్పందన ఏమిటి?
(లూకా 19:7)
12. యేసు జక్కయ్య ఇంటికి వచ్చినపుడు జక్కయ్య ఎలా స్పందించాడు?
(లూకా 19:8)
13. నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నదని యేసు ఎందుకు చెప్పాడు?
(లూకా 19:9-10)

**చర్చనీయాంశాలు :-**

1. సుంకపు గుత్త దారులతో, పాపులతో యేసు ఎక్కువ సమయములో నున్న ఆంతర్యము ఏమిటి?
(లూకా 15:1)
2. పరసయ్యుల వలె సులువుగా మన యొక్క వైఖరి ఎలాగుంటుంది?
(లూకా 15:2)
3. ఎవరు ఎవరితో సమయాన్ని గడపాలి?
(క్రైస్తవుడు క్రైస్తవేతరునితో ఎందుకనగా క్రీస్తు యొద్దకు నడిపించడానికి)
4. క్రైస్తవునిగా అవిశ్వాసితో సంబందాన్ని కలిగి ప్రాముఖ్యము ఎందుకని?
5. తప్పిపోయిన పాపుల పట్ల యేసు స్థానము ఏమిటి? అలాగే మన బాధ్యత ఏమిటి?
(లూకా 15:3-10) (లూకా 19:10)
6. తప్పిపోయిన గొర్రె ఎవరిని సూచిస్తుంది? కాపరి ఎవరిని సూచిస్తున్నాడు?
7. యేసు మన రక్షకునిగా మనము యేసు యొక్క అవసరతమనకు అవసరమా?
8. జక్కయా అని పేరుతో పిలడము నుండి మన పట్ల యేసు కలిగి యున్న భావమేమిటి?
(మన పేర్లు కూడా ఆయనకు తెలియును)
9. యేసు దయకు, ప్రేమకు జక్కయ ఎలా స్పందించాడు?
10. జక్కయా వలె నీ జీవితాన్ని ప్రభువునకు ఇస్తావా?
11. సమాజము వలన తిరస్కరించబడిన మన చుట్టు వున్న ప్రజలు ఎవరు? వారికి మనము ఏమి చేయాలి?
12. ఆ గొప్ప దేవుని రాజ్యమునకు ప్రభువునిన్ను పిలిచాడా?
13. ఈ రోజునీకు యేసును ఎవరు పరిచయం చేయగలరు? నీవు ఎవరికి యేసును పరిచయము చేస్తావు?

## 36. లాజరు బ్రతికింపబడుట
## యోహాను 11:1-44

1. మరియ ఆమె సహోదరియైన మార్త, అనువారి గ్రామమైన బేతనియలో నున్న లాజరు అను ఒకడు రోగి యాయెను.
2. ఈ లాజరు ప్రభువునకు అత్తరుపూసితల వెండ్రుకలతో ఆయన పాదములు తుడిచిన మరియకు సహోదరుడు.
3. అతని అక్క చెల్లెండ్రు - ప్రభువా, యిదిగో నీవు ప్రేమించువాడు రోగియై యున్నాడని ఆయన యొద్దకు వర్తమానము పంపిరి.
4. యేసు అది విని యీ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు గాని దేవుని కుమారుడు దాని వలన మహిమ పరచబడునట్లు దేవుని మహిమ కొరకు వచ్చినదనెను.
5. యేసు మార్తను ఆమె సహోదరిని, లాజరుని ప్రేమించెను.
6. అతడు రోగియై యున్నాడని యేసు వినినప్పడు తానున్న చోటనే యింక రెండు దినములు నిలిచెను.
7. అటు పిమ్మట ఆయన - మనము యూదయకు తిరిగి వెళ్లుదమని తన శిష్యులతో చెప్పగా!
8. ఆయన శిష్యుల - బోధ కూడా యిప్పడే యూదులు నిన్ను రాళ్లలో కొట్ట చూచుచుండిరే; అక్కడికి తిరిగి వెళ్లుదువా అని ఆయన నడిగిరి.
9. అందుకు యేసు - పగలు పండ్రెండు గంటలున్నవి గదా, ఒకడు పగటి వేళ నడిచిన యెడల ఈ లోకపు వెలుగును చూచును గనుక తొట్రుపడడు.
10. అయితే రాత్రి వేళ ఒకడు నడిచిన యెడల వాని యందు వెలుగు లేదు గనుక వాడు తొట్రుపడునని చెప్పెను.
11. ఆయన యీ మాటలు చెప్పిన తరువాత - మన స్నేహితుడైన లాజరు నిద్రించుచున్నాడు! అతని మేలు కొలుప వెళ్లుచున్నానని వారితో చెప్పగా.
12. శిష్యులు - ప్రభువా అతడు నిద్రించిన యెడల బాగుపడుననిరి.
13. యేసు అతని మరణమును గూర్చి ఆ మాట చెప్పెను గాని వారు ఆయన నిద్ర విశ్రాంతిని గూర్చి చెప్పెననుకొనిరి.
14. కావున యేసు - లాజరు చనిపోయెను, మీరు నమ్మునట్లు నేనక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను.
15. అయినను అతనియొద్దకు మనము వెళ్లుదము రండని స్పష్టముగా వారితో చెప్పెను.
16. అందుకు దిదుమ అనబడిన తోమా - ఆయనతో కూడ చనిపోవుటకు మనమును వెళ్లుదమని తనతోడి శిష్యులతో చెప్పెను.
17. యేసు వచ్చి అదివరకే అతడు నాలుగు దినములు సమాధిలో ఉండెనని తెలిసికొనెను.
18. బేతనియ యెరూషలేమునకు సమీపమై యుండెను; దానికి ఇంచుమించు కోసెడు దూరము.
19. గనుక యూదులలో అనేకులు వారి సహోదరుని గూర్చి మార్తను మరియను ఓదార్చుటకై వారి యొద్దకు వచ్చియుండిరి.
20. మార్త యేసు వచ్చుచున్నాడని విని ఆయనను ఎదుర్కొన వెళ్లెను గాని మరియ యింటిలో కూర్చుండి యుండెను.
21. మార్త యేసుతో - ప్రభువా, నీవిక్కడ ఉండిన యెడల నా సహోదరుడు చావకుండును.

22. ఇప్పుడైనను నీవు దేవుని ఏమడిగినను దేవుడు నీకను గ్రహించునని యెరుగుదుననెను.
23. యేసు - సహోదరుడు మరల లేచునని ఆమెతో చెప్పగా.
24. మార్త ఆయనతో - అంత్యదినమున పునరుత్థానముందు లేచునని యెరుగుదుననెను.
25. అందుకు యేసు - పునరుత్థానమును, జీవమును, నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును;
26. బ్రదికి నా యందు విశ్వాస ముంచు ప్రతి వాడును ఎన్నటికిని చనిపోడు ఈ మాట నమ్ముచున్నావా? అని ఆమెను నడిగెను.
27. ఆమె అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని ఆయనతో చెప్పెను.
28. ఆమె ఈ మాట చెప్పి వెళ్లి - బోధకుడు వచ్చి నిన్ను పిలుచుచున్నాడని తన సహోదరియైన మరియను రహస్యముగా పిలిచెను.
29. ఆమె విని త్వరగా లేచి ఆయన యొద్దకు వచ్చెను.
30. యేసు ఇంకను ఆగ్రామములోనికి రాక, మార్త ఆయనను కలిసికొనిన చోటనే ఉండెను.
31. గనుక యింటిలో మరియతో కూడ నుండి ఆమెను ఓదార్చుచుండిన యూదులు మరియ త్వరగా లేచి వెళ్లుట చూచి, ఆమె సమాధియొద్ద ఏడ్చుటకు అక్కడికి వెళ్లుచున్నదనుకొని ఆమె వెంట వెళ్లిరి.
32. అంతట మరియ యేసు ఉన్న చోటికి వచ్చి ఆయనను చూచి ఆయన పాదముల మీద పడి - ప్రభువా, నీవిక్కడ ఉండిన యెడల నా సహోదరుడు చావకుండుననెను.
33. ఆమె ఏడ్చుటయు, ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు - అతని నెక్కడ నుంచితిరని అడుగగా.
34. వారు ప్రభువా, వచ్చి చూడమని ఆయనతో చెప్పిరి.
35. యేసు కన్నీళ్లు విడిచెను.
36. కాబట్టి యూదులు - అతనిని ఏలాగు ప్రేమించెనో చూడడని చెప్పకొనిరి.
37. వారిలో కొందరు - ఆ గ్రుడ్డి వాని కన్నులు తెరచిన యీయన, యితనని చావకుండ చేయలేడా అని చెప్పిరి.
38. యేసు మరల తనలో మూలుగుచు సమాధియొద్దకు వచ్చెను అది యొక గుహ దాని మీద ఒక రాయి పెట్టియుండెను.
39. యేసు రాయితీసి వేయుడని చెప్పగా చనిపోయిన వాని సహోదరియైన మార్త - ప్రభువా, అతడు చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసనకొట్టునని ఆయనతో చెప్పెను.
40. అందుకు యేసు - నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా అని ఆమెతో అనెను.
41. అంతట వారు ఆ రాయి తీసి వేసిరి. యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

42. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును గాని నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై యీ మాట చెప్పితిననెను.

43. ఆయన ఆలాగు చెప్పి - లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా.

44. చనిపోయినవాడు, కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడిన వాడై వెలుపలికి వచ్చెను; అతని ముఖమునకు రుమాలు కట్టి యుండెను. అంతట యేసు - అతని కట్టు విప్పిపోనియ్యుడని వారితో చెప్పెను.

## 36.లాజరు బ్రతికింపబడుట (యోహాను 11:1-44)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** యేసు ఈ లోకములోని సృష్టియా వత్తు మీద అధికారము కలిగి యున్నాడు రోగాల మీద, దయ్యాల మీద ప్రకృతి మీద మరణము మీద కూడా ఆయన చుట్టూ వున్న వారిని ఎంతో ప్రేమించాడు, మరియు వారి పట్ల తన ప్రేమను వెల్లడి పరిచాడు. ఒక దినాన, తన ప్రియస్నేహితుడైన లాజరునుమరణము నుండి బ్రతికించాడు. యేసు ఇదొక్కటి మాత్రమే గాక అనేకమైన గొప్పకార్యాలు తండ్రి మహిమార్ధమై చేశాడు.

**<u>గురి, ఆశయాలు : GOALS :-</u>**

**<u>జ్ఞానము : KNOWLEDGE :-</u>**

యేసు భౌతిక సంబందమైన వాటి మీద ఆత్మీయులు మార్చడానికి మరణం మీద కూడా అధికారము కలిగియున్నాడని అర్ధంచేసుకొనుట. ఆయన పునరుత్థానమును జీవమునై యున్నాడు.

మన జీవితములో మనము ఎదుర్కొనే ప్రతి సమస్య పట్ల ఆయన జాగ్రత్త కలిగి యున్నాడనే వాస్తవాన్ని గ్రహించుట.

మరణము లాంటి కష్టమైన వాటి నుండి కూడా తండ్రి మహిమార్ధమై తప్పించ గల వాడని నమ్ముట.

**<u>తీరు, విదము : ATTITUDE :-</u>**

మన సమస్త బాధల నుండి విడిపించుటకు జాగ్రత్త కలిగి యున్నాడని యేసు నందు నమ్మకము కలిగి యుండవలెను.

మన చుట్టూ దేవుని యొక్క మహిమను బయటుపరచుట.

**<u>కార్యాలు : ACTION :-</u>**

నిత్య జీవము కొరకు ఈ భూమిపై యేసు నందు విశ్వాసముతో జీవించుట.

ఎదుర్కొనే ప్రతి పరిస్థితిలో కూడా దేవుని మీద విశ్వాసముంచుట.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య బాగం :-</u>**

గలతీ 2:20 "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాదు క్రీస్తు నా యందు జీవించుచున్నాడు. నేనిప్పడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను".

**<u>ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-</u>**

మత్తయి 9:18-26, లూకా 7:11-17

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. లాజరు కుటుంబాన్ని గూర్చి మనకు తెలియునది ఏమిటి?
   (లూకా 11:1-3, యోహాను 12:1-8)
2. లాజరు యొక్క రోగమును గురించి మనకు తెలియునది ఏమిటి?
   (యోహాను 11:4)
3. లాజరు చావ సిద్ధమైయున్నాడని తెలిసి కూడ యేసు ఎందుకు రెండు రోజులు అక్కడే ఉన్నాడు?
   (యోహాను 11:4, 6, 15)
4. యాదయకు తిరిగి వెళ్ళుటకు యేసు శిష్యులు ఎందుకు భయపడిరి? యేసు యొక్క స్పందన ఏమిటి?
   (యోహాను 11:8-16)
5. యేసు ప్రయాణము చేయుచున్నప్పడు ఏమి కనుగొన్నాడు?
   (యోహాను 11:17)
6. పునరుత్థానమును జీవమును నేనే అని యేసు చెప్పడములోని అర్థము ఏమిటి?
   (యోహాను 11:23-26)
7. ఈ పాఠ్యబాగము నుండి మార్తను గురించి మనకు తెలియునది ఏమిటి?
   (యోహాను 11:20-27), (యోహాను 5:28-29 చూడండి)
8. యేసు తన స్నేహితులకు ఎలాగు ఆయన యొక్క జాలిని చూపించాడు?
   (యోహాను 11:35,38)
9. యేసును గూర్చి యూదులు ఏమని చెప్పకొని యుండిరి?
   (యోహాను 11:36-37)
10. సమాధి యొద్ద యేసు ఏమని చెప్పెను దాని బావమేమిటి?
    (యోహాను 11:40-43) (యోహాను 10:10 చూడండి)
11. లాజరు సమాధిలో నుండి బయటకు రా ! యేసు పిలిచినపుడు ఏమి జరిగింది?
    (యోహాను 11:44)

**చర్చనీయాంశాలు :-**

1. యేసు ఎంతో వేచియున్నట్టుగా ప్రార్ధనకు జవాబుకు ఉంటే అభిప్రాయము ఏమిటి? వేచియుండుట గురించి ఈ పాఠములో మనము ఏమి నేర్చుకొనగలము?

   (యోహాను 11:6, యెషయా 55:8 ధ్యానించండి)

2. శిష్యులకు వలె, భవిష్యత్ భయము లేక ప్రజల భయము ఉన్నప్పడు?

   (యోహాను 11:8)

3. ఈ పాఠము నందు మార్తను గురించి మనము ఏమి నేర్చుకొనగలము?

   (యోహాను 11:21-27) (యోహాను 11:39, 40)

4. "అంత్యదినమున పునరుత్థానమందు ఆయన తిరిగి లేచునని నాకు తెలియును" అనే మాటలను మనము ఎలా అర్ధము చేసుకొనవచ్చు?

   (యోహాను 5:28-29)

5. పునరుత్థానమును జీవమును నేనే నా యందు విశ్వాసముంచు వాడు ఎన్నటికిని చనిపోడు, చని పోయినను తిరిగిలెచునని యేసు ఇచ్చిన వివరణములో మనము కనుగొను ప్రొత్సాహము ఏమిటి?

   (యోహాను 11:25-26)

6. యేసు ఎంతో కదిలింపబడెను మరియు ఆయన దు:ఖించెను మన కొరకు దాని అర్థమేమిటి?

   (యోహాను 11:33-37)

7. యేసు తన మహిమార్థమై మన యొక్క జీవితాలకు ప్రయత్నాలను ప్రదర్శనలను ఎలాగు ఉపయోగించాడు?

   (యోహానజు 11:40)

8. మార్తా వలె ప్రభువు చేయుచున్న దానికి మన ఉద్దేశ్యము ఏమిటి? నమ్మితే నీవు దేవుని మహిమను చూచెదవు అంటే ఏమిటి?

   (యోహాను 11:39-40)

9. నాలుగు దినాల క్రితము పాత పెట్టబడిన లాజరును తిరిగి బ్రతించుటలో మనకు బోదపడు వ్యత్సాసము ఏమిటి?

   (యోహాను 10:10)

10. నీ ప్రార్థనలకు శక్తి గల దేవుడు ఇచ్చిన సమాధానములు ఏమిటి? అలాంటి సంధర్భాలు ఏవైన ఉన్నాయా?

    (ఉన్నాయి)

## 37. కరుణలేని సేవకుడు

## మత్తయి 18:21-35

**మత్తయి 18**

21. ఆ సమయము వలన పేతురు ఆయన యొద్దకు వచ్చి ప్రభువా, నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా? అని అడిగెను.

22. అందుకు యేసు అతనితో ఇట్లనెను - ఏడు మారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పచున్నాను.

23. కావున పరలోకరాజ్యము, తన దాసుల యొద్ద లెక్క చూచుకొనగోరిన ఒక రాజును పోలియున్నది.

24. అతడు లెక్క చూచుకొన మొదలు పెట్టినప్పడు అతనికి పదివేల తలాంతులు అచ్చియున్న యొకడు అతని యొద్దకు తేబడెను.

25. అప్ప తీర్చుటకు వాని యొద్ద ఏమియు లేనందున వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి అప్ప తీర్చవలెనని ఆజ్ఞాపించెను.

26. కాబట్టి ఆదాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి - నా యెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా.

27. ఆదాసుని యజమానుడు కనికరపడి, వానిని విడిచిపెట్టి, వాని అప్ప క్షమించెను.

28. అయితే ఆదాసుడు బయటకు వెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకనిని చూచి, వాని గొంతుపట్టుకొని, నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను.

29. అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి నా యెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని.

30. వాడు ఒప్పకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను.

31. కాగా వాని తిడిదాసులు జరిగినది చూచి, మిక్కిలి దు:ఖపడి, వచ్చి జరిగినదంతయు తమ యజమానికి వియముగా తెలిపిరి.

32. అప్పడు వాని యజమానుడు వానిని పిలిపించి - చెడ్డదాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని.

33. నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను.

34. అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియు న్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వాని నప్పగించెను.

35. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయ పూర్వకముగా క్షమింపని యెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీ యెడల చేయుననెను.

## 37.కరుణ లేని సేవకుడు (మత్తయి 18:21-35)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** ప్రతి రోజు ప్రజలు చెడును చేస్తుంటారు. వారి పనుల వలన గాని, మాటల వలన గాని, ఆలోచనల వలన గాని మనస్సులో గాని. వారు మన గురించి చెడుగా ప్రచారం చేస్తారు, చెడుగా వ్యవహరిస్తారు అమర్యాదగా తప్పగా మాట్లాడడము వలన. ఈ క్రమములో ఎంతో నిరుత్సానికి గురవుతుంటాము. చుట్టూ వున్నవారు చేసిన విధంగా మనము కూడా చేయుచుంటాము. అలా చేయరాదు. ఇతరులు మనపట్ల వ్యవహరించిన తీరును బట్టి మనకు కోపము వచ్చినప్పడు వారి పట్ల అలా చేయకూడదు. దానిని మనము సుళువుగా తీసుకోవాలే తప్ప వారు చేసిన దానికి మనము ఏదో చేయాలనే తలంపుతుతో దేవుని వ్యతిరేకంగా పాపము చేయకూడదు. ఇతరుల పాపముతో పోల్చుకొనకూడదు. వారు మనకు వ్యతిరేకంగా ఏదైనా చేసిన మనము వారిని క్షమించాలి ఎందుకనగా ప్రభువు కూడా మన పాపాలను క్షమించాడు, మనము కూడ అదే మాదిరి ఇతరుల పట్ల క్షమాపణ భావాన్ని కలిగి యుండవలెను.

**గురి, ఆశయాలు : GOALS :-**

**జ్ఞానము : KNOWLEDGE :-**

మన పాపములు లెక్కకుమించిన విస్తారము లైయున్నవని తెలుసుకొనుట.

కృపామయుడైన మన పాపములను క్షమించేవాడని తెలుసుకొనుట.

**తీరు, విదము : ATTITUDE :-**

దేవుడు నీకు రాజైయున్నాడు కనుక ఆయన సార్వభౌమాధికారాన్ని బట్టి ఘనపరచుట.

ప్రతి పాపమును క్షమించు దేవుని యొక్క క్షమాపణను విశ్వసించు.

విధేయుడిగా యుండి ఇతరుల పట్ల క్షమాపణ బావాన్ని కలిగి యుండుట.

**కార్యాలు : ACTION :-**

వ్యతిరేకంగా పాపము చేసిన దాని నుండి క్షమాపణను కోరుట.

నీకు వ్యతిరేకంగా పాపము చేసిన వారిని క్షమించుము, నీకు చేదు అనుభవాన్ని మిగిల్చిన వారిని కూడా క్షమించుము.

**జ్ఞాపక ముంచు కొనవలసి వాక్య భాగం :-**

రోమా 5:8 “అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరుచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను ?

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు:-**

మత్తయి 6 : 14 - 15, లూకా 7:36 - 50 ; 11 : 14,

ఎపెసీ 4 : 11 - 32, కొలొస్స 2 : 13, 3 : 12 - 13

**పాఠమునందలి ప్రశ్నలు :-**

1. తన సహోదరుని ఎన్నిమారులు క్షమించాలని యేసు పేతురుతో చెప్పాడు ?
(మత్తయి 18 : 21 - 22 ) (77సార్లు )
2. పాఠములో యేసు వివరించినది ఏమిటి ?
(మత్తయి 18 : 23, 35 )
3. రాజు యొద్ద 10,000 లతలాంతులు తీసుకొన్న దాసుడు ఏమి చేశాడు ?
(మత్తయి 18 : 26 )
4. ఆ సమయములో రాజు యొక్క స్పందన ఏమిటి ?
(మత్తయి 18 : 27) (క్షమించి వదిలి వేశాడు)
5. రాజు దయ వలన అప్పబారినుండి విముక్తి పొందిన తరువాత తన గుణాన్ని ఎలా చూపించాడు తనకు నూరు తలాంతులు అప్ప ఉన్న తోటి దాసుని పట్ల వ్యవహరించాడు ?
(మత్తయి 18 : 28 - 30 )
6. ఎందుకు రాజు క్షమించిన దాసుని పట్ల తిరిగి కఠినంగా వ్యవహరించాడు ?
(మత్తయి 18 : 32 - 33 )
7. ఎందుకు రాజు దాసుని బాధించుమని జైలు అధికారికి చెప్పాడు ?
(మత్తయి 18 : 34 )
8. ఈ రెండు అప్పలను ఇతరునికి ఎలాగు పోల్చవచ్చు ?
( మత్తయి 18 : 24, 28 )
9. ఇతరుల పట్ల యదార్థంగా వ్యవహరించపోతే మనకు జరిగేది ఏమిటి ?
( మత్తయి 18: 35 )

**చర్చనీయాంశాలు :-**

1. ఇతరులను మనము ఎన్ని మారులు క్షమించాలి ? వారి కొరకు తప్పక క్షమించవలసినది ఏమిటి?
(మత్తయి 18 : 21 - 22 )
2. పరలోక రాజ్యము ఎక్కడ ఉంది ?
3. ప్రభువు లెక్క స్థిర పరుచుటకు వెళ్లియుండినట్లయితే, మనము ఎలా బయట పడుదుము ?
( మత్తయి 18 : 23 )
4. అప్పక్షమించిన వాని పట్ల అచ్చి యున్నవాడు చేసినట్టుగా పాపక్షమాపణ కొరకు దేవుని పట్ల మనము చేయవలసినది ఏమిటి ?
( మత్తయి 18 : 26 )
5. దేవుని యొక్క దయ మరియు క్షమాపణ కొరకు ప్రభువును వేడుకొనినపుడు ఆయన ఏమి చేస్తాడు ? ఎన్ని మారులు క్షమిస్తాడు ?
(మత్తయి 18 : 27 )
6. క్షమించడానికి కష్టమైన ఇతరుల వివిద రకాల పాపాలు ఏమిటి ?
7. చుట్టూ వున్న వారి పట్ల మనము వ్యవహరించే తీరు రాజు చూచినట్లయితే ఆయన మనలను ఏమి చేస్తాడు ?
8. ఇతరులను మనము క్షమించకపోతే మనకివ్వబడిన హెచ్చరిక ఏమిటి ?
( మత్తయి 18 : 35 )
9. క్షమాపణ పొందని వారెవరైనా నీ జీవితములో ఉన్నారా ?
(మత్తయి 6 : 12, - 15, కొలొస్స 3 : 12 - 13 )
10. దేవుడు మనలను ఎంతగా క్షమించాడు ?
( రోమా 5 : 8 )

## 38. పదిమంది కన్యకలు - గొర్రెలు మరియు మేకలు

## మత్తయి 25 : 1 - 13, 31 - 26 : 2

**మత్తయి 25**

1. పరలోక రాజ్యము, తమ దివిటీలు పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యకలను పోలియున్నది.
2. వీరిలో అయిదుగురు బుద్దిలేని వారు,అయిదుగురు బుద్ధిగలవారు.
3. బుద్ధిలేని వారు తమ దివిటీలు పట్టుకొని తమతో కూడా నూనె తీసుకొని పోలేదు.
4. బుద్ధిగలవారు తమ దివిటీలతో కూడా సిద్దెలలో నూనె తీసికొనిపోయిరి.
5. పెండ్లి కుమారుడు ఆలస్యము చేయగా వారందరు కునికి నిద్రించుచుండిరి.
6. అర్ధరాత్రివేళ ఇదిగో పెండ్లికుమారుడు, అతనిని ఎదుర్కొనరండి అను కేక వినబడెను.
7. అప్పడు ఆ కన్యలందరు లేచి తమ దివిటీలను చక్కపరిచిరి గాని,
8. బుద్ధిలేని ఆ కన్యకలు మా దివిటీలు ఆరిపోవుచున్నవి గనుక మీ నూనెలో కొంచెము మాకియ్యుడని బుద్ధిగలవారినడిగిరి.
9. అందుకు బుద్ధిగల కన్యకలు - మాకును మీకును ఇది చాలదేమో మీరు అమ్మవారి యొద్దకు పోయి కొనుక్కొనుడి చెప్పిరి.
10. వారు కొనబోవు చుండగా పెండ్లి కుమారుడు వచ్చెను, అప్పడు సిద్దపడియున్నవారు అతనితో కూడ పెండ్లివిందుకు లోపలికి పోయిరి.
11. అంతట తలుపు వేయబడెను. ఆతరువాత తక్కిన కన్యకలు వచ్చి - అయ్యా మాకు తలుపు తీయుమని అడుగగా.
12. అతడు మిమ్ము నెరుగనని మీతో నిశ్చయముగా చెప్పచున్నాననెను.
13. ఆ దినమైనను గడియైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి.

**మత్తయి 25 - 31**

31. తన మహిమతో మనుష్యకుమారుడు ఆయనతో కూడా సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడై యుండును.

32. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు. గొల్లవాడు మేకలతో నుండి గొఱ్ఱెలను వేరు పరుచు నట్లు ఆయన వారిని వేరుపరచి.

33. తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును.

34. అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి - నా తండ్రి చేత ఆశీర్వదంపబడిన వారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్దపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.

35. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి. దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి ; పరదశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి.

36. దిగంబరినై యుంటిని, నాకు బిడ్డలిచ్చితిరి ; రోగినై యుంటని,నన్ను చూడవచ్చితిరి ; చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పను.

37. అందుకు నీతిమంతులలలు - ప్రభువా, యెప్పడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి ? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పడు దాహమిచ్చితిమి ?

38. ఎప్పడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి ? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి ?

39. ఎప్పడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు.

40. అందుకు రాజు - మిక్కిలి అల్పులైన యీ నాసహోదరులలో ఒకరికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో ఎప్పచున్నానని వారితో అనును.

41. అప్పడాయన యెడమ వైపున ఉండువారిని చూచి - శపింపబడినవాలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్దపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి.

42. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు దప్పిగొంటిని, మీరు నాకు దాహమియ్యలేదు.

43. పరదేశినై యుంటిని, మీరు నన్ను చేర్చుకొనలేదు దిగబరినై యుంటిని, మీరు నాకు బట్టలియ్యలేదు ; రోగినై చెరసాలలో ఉంటిని, మీరు నన్ను చూడ రాలేదని చెప్పను.

44. అందుకు వారును - ప్రభువా, మెమెప్పడు నీవు ఆకలిగొని యుండుటయైనను, దప్పిగొని యుండుటయైనను, రోగివై యుండుటయైనను చెరసాలలో ఉండుటయైనను చూచి, నీకు ఉ పచారము చేయకపోతిమని ఆయనను అడిగెదరు.

45. అందుకాయన - మిక్కిలి అల్పులైన వీరిలో ఒకరికైనను మీరు ఈలాగు చేయలేరు గనుక నాకు చేయలేదచి మీలో నిశ్చయముగా చెప్పచున్నానని వారితో అనును.

46. వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు.

**మత్తయి 26 : 1,2**

1. యేసు ఈ మాటలన్నియు చెప్పి చాలించిన తరువాత జరిగినదేమనగా ఆయన తన శిష్యులను చూచి.

2. రెండు దినములైన పిమ్మట పస్కా పండుగ వచ్చుననియు అప్పడు మనుష్యకుమారుడు సిలువవేయబడుటకై అప్పగింపబడుననియు మీకు తెలియునని చెప్పెను.

## 38. పదిమంది కన్యకలు - గొర్రెలు మరియు మేకలు

## (మత్తయి 25 : 1 - 13, 31, 26 : 2 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** పరలోక రాజ్యము గురించి, అది సమీపించి యున్నది యేసు ఎన్నో పర్యాలు చెప్పెను . ఆ హెచ్చరిక మనలను మనము చైత్యపరుచుకొనుటలో పరిశీలనకు, యేసు నందు మన విశ్వాసము పెంపొందించుటకు హెచ్చరికకు దోహదపడుతుంది. ఈ రెండు కథలు యేసు క్రీస్తు రాకడకు మరియు ఆయన తీర్పునకు సిద్దపరుచుటలో ప్రాముఖ్యమై యున్నవి.

**<u>గురి, ఆశయాలు :GOALS</u>**

**<u>జ్ఞానము: KNOWLEDGE</u>**

యేసు నందు విశ్వాసముంచి రక్షించి బడిన వారిని తీసుకొని పోవుటకు ప్రజలందరికి తీర్పు తీర్చుటకు యేసు మరలా ఈ భూమిపైకి వస్తాడనే వాస్తవాన్ని ఎరుగుట.

అక్కడ నిత్యత్వపు బహుమానము నిత్యశిక్ష వారి వారిక్రియలను బట్టి ఉంటుందని గ్రహించుట

పాపము నిత్యశక్షకును, రక్షణ యేసుతో జీవించుటకు కారణమవుతుందని గ్రహించుట.

**<u>తీరు విధము :`ATTITUDE</u>**

దేవుని రాకడ కొరకు అప్రమత్తంగా ఉండుట.

రక్షించబడాలనే కోరికగల వారి పట్ల దయ కలిగి యుండాలి.

**<u>కార్యాలు :-ACTION</u>**

రానై యున్న లోకము కొరకు జీవితములో తయారగుట.

ఆయన తిరిగే వచ్చే సమయం కొరకు ఎదురు చూస్తూ ఆయన పని చేయుట.

ప్రజల పట్ల శారీరకంగా ఆత్మీయంగా జాగ్రత్త కలిగి యుండుట.

**<u>జ్ఞాపక ముంచుకోవలసిన వాక్యబాగము:-</u>**

యోహాను 17 : 3 “అద్వితీయ సత్యదేవుడనైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుట నిత్య జీవము”.

**<u>ధ్యానము కొరకైన వాక్యబాగాలు :-</u>**

1 కొరింటీ 15 : 51  58, 1 దెస్స 4 : 13 - 5 :11, ప్రక 4, 20 : 11 - 15

**పాఠమునందలి ప్రశ్నలు :-**

1. ఈ పాఠములో యేసు వివరించినది ఏమిటి ?
   ( మత్తయి 25 : 1 )
2. ఎందువలన 5 గురు బుద్ధిగల కన్యకలు, 5 గురు బుద్ధిలేని కన్యకలుగా చెప్పబడ్డారు ?
   ( మత్తయి 25 : 2 )
3. పెండ్లి కుమారుని కొరకు ఎదురు చూచుచున్నప్పుడు ఏమి జరిగింది ? ఎందుకు ?
   ( మత్తయి 25 : 3 - 5 )
4. పెండ్లి కుమారుడు ఎప్పుడు వచ్చాడు ?
   ( మత్తయి 25 : 6 )
5. బుద్ధి గలవారు బుద్ధిలేని వారికి ఎందుకు సహాయము చేయలేదు ?
   ( మత్తయి 25 - 7 - 9 )
6. నూనె కొని తీసుకొని రావడానికి వెళ్లినప్పుడు ఏమి జరిగింది ?
   ( మత్తయి 25 : 10 )
7. ఎందుకు బుద్ధి లేని వారు లోపలికి వెళ్ల తిరస్కరించబడి తిరిగి వెళ్లిపోయిరి ?
   ( మత్తయి 25 : 11 )
8. ఈ పాఠము నుండి యేసు మనకిచ్చే హెచ్చరిక ఏమిటి ?
   ( మత్తయి 25 : 13 )
9. మనుష్య కుమారుడు ఎవరు ?
   ( మత్తయి 25 : 31 )
10. మనుష్య కుమారుడు గొర్రెలను మేకలను వేరుచేయుననే దాని అర్థము ఏమిటి ?
   ( మత్తయి 25 : 32 )
11. కుడివైపు నున్న వారికి ఇచ్చే వాగ్ధానము ఏమిటి ?
   ( మత్తయి 25 : 34 )
12. కుడి వైపు నున్న వారికి ఎందుకు అంత మంచి ఆశీర్వాదము దొరికింది ?
   ( మత్తయి 25 : 35 - 40 )
13. నీతిమంతులు వారి నీతిని ఎలా చూపించుకోగలరు ?
   ( మత్తయి 25 : 37 - 38 )
14. ఎడమ వైపున ఉన్నవారికి దేవుడు ఇచ్చే శిక్ష ఏమిటి ?
   ( మత్తయి 25 : 41 )
15. ఎవరు నిత్యాగ్నికి సిద్దపరచబడిరి ?
   (మత్తయి 25 : 41 )
16. అంత ఘోరమైన శిక్షకు ఎందుకు దేవుడు వారినప్పగించెను ?
   ( మత్తయి 25 : 42 - 43 )
17. దుష్టులు ఆ శిక్షకు ఎలా స్పదించారు ?
   ( మత్తయి 25 : 44 )
18. ఆ రెండు గుంపుల వారు ఎవరు ఎట్టి బహుమానములు పొందిరి ?
   ( మత్తయి 25 : 46 )

**చర్చనీయాంశాలు :-**

1. దేవుని రాజ్యము ప్రతి స్థలములో ఉంటుంది మరి దేవుడు ఎక్కడ రాజు ?
2. బుద్ధిగల వారిగా గాని బుద్ధిలేని వారిగాగాని కనుగొనబడినపుడు ?

   ( మత్తయి 25 : 3 - 4, 6, 12 )
3. దేవుని రాకడ కొరకు ఎదురు చూస్తున్నా ? లేక సోమరిగా నిద్రబోతున్నావా ?
4. సిద్దపాటు మనిషిని ఏమి చేస్తుంది ? ప్రభువు ఎదుర్కొనడానికి సిద్దంగా ఉన్నావా ?
5. సిద్దంగా లేని వారి పట్ల మన భాద్యత ఏమిటి ?

   ( మత్తయి 25 : 9 )
6. యేసు రాకడకు గుర్తులు ఏమైనా జరుగుచున్నాయా ?
7. ప్రత్యేక సమయము యేసు తిరిగి వస్తాడనే అనేవారెవరైనా ఉంటే వారిని గురించి నీ ఆలోచన ఏమిటి ?

   ( మత్తయి 25 : 13 )
8. సమస్త దేశముల వారు ఆయన యెదుట పోగు చేయబడుదురు అనే ప్రకటన గురించిన భావమేమిటి ?

   ( మత్తయి 25 : 32 )
9. పరలోకానికి తీసుకొని వెళ్ళడానికి ఏదైన వస్తువులు పట్టిక వుందా ? ఎందుకని ? ఎందుకు లేదు ?

   ( మత్తయి 25 : 35 - 36 )
10. నీతి మంతులకు దేవుడిచ్చిన వాగ్ధానము ఏవిధంగా మనలను ప్రోత్సాహ పరుస్తుంది ?

    ( మత్తయి 25 : 34 )
11. ఆకలి గొన్నవాడు, దప్పిక గొన్నవాడు, దిగంబరి, ఖైదీలో ఉంచబడినది ఎవరిని మనకు తెలియుచున్నది?
12. ఈ పాఠములో ఇతర ప్రజలు వారి భౌతిక అవసరాలు ఎలా వ్యక్త పరచబడ్డాయి ?
13. ఆత్మీయ వివేకము కొరకు మనము చేసే పనుల పట్టిక ఏమిటి ?

    ( మత్తయి 25 : 35 - 36 )
14. మన కార్యాలను ఎలాగు మనలను ఎలా శిక్షకు గురిచేస్తాయి ?

    ( మత్తయి 25 : 42 )
15. అపవాధికిని దాని అనుచరులకు సిద్ధపరుచుకొనబడిన మాట యొక్క అర్ధము ఏమిటి ?

    ( మత్తయి 25 : 41 )
16. మత్తయి 26 : 2 ప్రకారంగా యేసు సిలువ శిక్షకు అప్పగించబడబోవుచున్నాడనే నిరీక్షణ ఏమిటి?

    ( మత్తయి 26 : 2 )

**39. యెరూషలేము - జయ ప్రవేశం**

**మత్తయి 21 : 1 - 17**

**మత్తయి 21**

1. తరువాత యెరుషలేమునకు సమీపించి ఒలీవ చెట్ల కొండ దగ్గర ఉన్న బేత్పగేకు వచ్చినప్పడు యేసు తన శిష్యులలో ఇద్దరిని చూచి
2. మీ యెదుటనున్న గ్రామమునకు వెళ్ళుడి; వెళ్లగానే కట్టబడియున్న యొక గాడిదయు దానితో నున్న యొక గాడిదపిల్లయు మీకు కనబడును. వాటిని విప్పి నా యొద్దకు తోలుకొని రండి.
3. ఎవడైనను మీతో ఏమైనను అనిన యెడల - అవి ప్రభువునకు కావలసియున్నవి చెప్పవలెను. వెంటనే అతడు వాటిని తోలి పెట్టునని చెప్పి వారిని పంపెను.
4. ప్రవక్త వలన చెప్పబడినది నెరవేరునట్లు ఇది జరిగెను, అదేమనగా
5. -ఇదిగో నీ రాజు సాత్వికుడై గాడిదను భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడని  సీయోను కుమారితో చెప్పడి అనునది.
6. శిష్యులు వెళ్లి యేసు తమకాజ్ఞాపించిన ప్రకారము చేసి
7. ఆ గాడిదను దాని పిల్లను తోలుకొని వచ్చి వాటి మీద తమ బట్టలు వేయగా ఆయన బట్టలమీద కూర్చుండెను.
8. జన సమూహములోను అనేకులు తమ బట్టలు దారి పొడుగున పరచిరి; కొందరు చెట్లకొమ్మలు నరికి దారిపొడుగున పరిచిరి.
9. జనసమూహములలో ఆయనకు ముందు వెళ్ళుచుండిన వారును వెనుక వచ్చుచుండిన వారును<br>- దావీదు కుమారునికి జయము<br>ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక<br>సర్వోన్నతమైన స్థలములలో జయము<br>అని కేకలు వేయుచుండిరి.
10. ఆయన యెరుషలెములోనికి వచ్చినప్పడు పట్టణమంతయు -ఈయన ఎవరో అని కలవరపడెను.
11. జనసమూహము - ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తియైన యేసు అని చెప్పిరి.
12. యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చువారి బల్లలను, గువ్వలమ్ము వారి పీఠలను పడద్రోసి.
13. నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది,  అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను.
14. గ్రుడ్డివారును,కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకు రాగా ఆయన వారిని స్వస్థపరచెను.
15. కాగా ప్రధానయాజకులును శాస్త్రులును ఆయన చేసిన వింతలను, దావీదు కుమారునికి జయము అని దేవాలయములో కేకలు వేయుచున్న చిన్న పిల్లలను చూచి కోపముతో మండిపడి
16. వీరు చెప్పచున్నది వినుచున్నావా ? అని ఆయనను అడిగిరి అందుకు యేసు - వినుచున్నాను. బాలుర యొక్కయు చంటి పిల్లలయొక్కయు నోట స్తోత్రము సిద్ధింప జేసితిని అను మాట మీరెన్నడును చదువలేదా ? అని వారితో చెప్పి
17. వారిని విడిచి పట్టణము నుండి బయలుదేరి బేతనియకు వెళ్లి అక్కడ బసచేసెను.

## 39. యెరూషలేము - జయప్రవేశం

### (మత్తయి 21 : 1 - 17 )

### ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** యేసు పాత నిబంధనలో తన గురించి వ్రాయబడిన ప్రతి ప్రవచనాన్ని నెరవేర్చాడు యూదుల రాజుగా యెరూషలేము జయప్రదేశం ఆయనే మెస్సయా అనే విషయలతో కలిపి అన్నింటిని నెరవేర్చాడు యేసు యెరూషవేషమునకు వెళ్లెను ఎందుకనగ రక్షణ సిద్దపాటు కొరకు అది తండ్రి యొక్క సమయమై యున్నది. హోసన్నా జయము అన్ని ఆసమేహము కేకలు వేసిరి హోసన్నా జయమనగా 'మనలను రక్షించును' అని అర్ధము యేసు గాడిదపై వెళ్లడము యొక్క గుర్తు యుద్దమునకు బదులుగా శాంతియై యున్నది. శిష్యుల, జనసమూహము, పిల్లల మరియు యూదా నాయకుల స్పందన గమనించదగినదై యున్నది.

**గురి, ఆశయాలు : GOALS :-**

**జ్ఞానము : KNOWLEDGE :-**

దేవుడు పరిశుద్దుడు మరియు ఆయన యొక్క ఆరాధన స్థలము కూడా పరిశుద్ధమైనది గ్రహించుట.
మనుష్యులు ఏదైనా మంచిపని చేసినను వారి స్వార్ధము కారణమని గ్రహించుట
ఎవరికి వారు హృదయ పరిశీలన చేసుకోవడం ప్రాముఖ్యమని గ్రహించుట.

**తీరు, విదము : ATTITUDE :-**

హృదయ పూర్వకంగా దేవున్ని ఆరాదించుట
మన జీవితములో ఏమి సంబవించినను దానిని ప్రభువుకు మహిమ చెల్లించుట.

**కార్యాలు :ACTION**

దైర్యముగా ప్రజలందరికి యేసును గురించి ప్రకటించాలి.
ఇతరులు హృదయ పూర్వకంగా దేవున్ని ఆరాధించుట వారికి నేర్పుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యభాగాలు :-**

1 కొరింధీ 3 : 16 - 17 " మీరు దేవుని ఆలయమై యున్నారని, దేవుని ఆత్మ మీలో నివశించుచున్నదియు మీరెరుగరా ! ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది. మీరు ఆ ఆలయమై యున్నారు".

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు :-**

కీర్తనలు 118 : 25 - 26, జెకర్యా 9 :9

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. ఆయన యెరూషలేమునకు సమీపించినపుడు, ఏమి చేయమని యేసు తన శిష్యులకు సూచనలిచ్చాడు?

   ( మత్తయి 21 : 2 )

2. ఎందుకు యేసు గాడిదను ఎంచుకొన్నాడు ?

   ( మత్తయి 21 : 2 )

3. గాడిదను విప్పియున్నప్పడు ఎవరైనా ఎందుకు విప్పచున్నారని అడిగితే అవి ప్రభువునకు కావలసియున్నవని చెప్పడని శిష్యులకు సూచననిచ్చుటను బట్టి యేసును గూర్చిన అద్వితీయత (ఎదురులేని తనం ) ఏమిటి ?

   ( మత్తయి 21 : 2 - 3 )

4. గాడిద మీద యెరూషలేము జయప్రవేశము ఎందువలన బావపూరితమైనది ?

   ( మత్తయి 21 : 4 - 5 )

5. యేసు ఆజ్ఞకు శిష్యులు ఎలా స్పందించారు ?

   ( మత్తయి 21 : 6 )

6. గాడిద మీద యేసు రావడము చూచి జనసమూహము ఏమి చేసిరి ?

   ( మత్తయి 21 : 8 కీర్తనలు 118 : 25 - 26 )

7. ఆ సందర్భంగా ప్రజలు యేసును ఎందుకు యేసును స్తుతించిరి ?

   ( మత్తయి 21 : 9 )

8. పట్టణములోని ప్రజలు ఎలా స్పందించిరి ?

   ( మత్తయి 21 : 10 )

9. దేవాలయములో ఎందుకు యేసు గువ్వలమ్ము వారి బల్లలను పగలగొట్టాడు ?

   ( మత్తయి 21 : 13 )

10. యేసు ప్రజలను స్వస్థపరచడము, పిల్లలు స్తుతించడము చూచినపుడు ప్రధాన యాజకుల మరియు ధర్మశాస్త్రోపదేశకుల స్పందన ఏమిటి ?

    ( మత్తయి 21 : 15 )

11. వారి ప్రశ్నకు యేసు ఎలా స్పందించాడు ?

    ( మత్తయి 21 : 16, కీర్తనలు 8 : 2 )

**చర్చనీయాంశాలు :-**

1. యేసుపు నెరవేర్చిన ప్రవచనాల వివరములలో మనము కనుగొను ప్రోత్సాహము ఏమిటి ?
   ( మత్తయి 21 : 2 - 5 )
2. యేసు యెరూషలేమునకు వెళ్లేటప్పుడు యేసు చెప్పినదానికి శిష్యులు స్పదించినట్టుగా మనము ఎలా స్పందించగలము ?
3. గాడిద మీద యేసు యెరూషలేము వెళ్లడములో ఉన్న వినేయత యొక్క అర్ధము ఏమిటి ?
   ( మత్తయి 21 : 5 )
4. దావీదు కుమారుడా "హోసన్నా" అని మనము ఎలా కేకవేయుదుము ?
   ( మత్తయి 21: 9 )
5. యేసును గూర్చి మనము అర్ధము చేసుకొనలేక పోయినప్పడు యేసు తన్ను తాను ఎలా బయలు పరుచుకొన్నాడు ?
   ( మత్తయి 21 : 10 )
6. యేసు మన మీద ఎట్టి నేరము మోపుచున్నాడు ?
   ( మత్తయి 21 : 15 )
7. మన జీవితాలలో యేసు వేటిని పారద్రోలును ?
   ( మత్తయి 21 : 12 )
8. మెస్సీయా ఎవరై యున్నారు ?
   ( మత్తయి 2 : 5, 9, 13, 16 )
9. దేవుడైన ప్రభువు ఆరాదననుండి ప్రజల జాగ్రత్త ఏమాటి ?
10. మనలను రక్షించుట నుండి దేవుని ఆవసరత ఏమిటి ?
11. నీవు తరుచుగా నీనోటితో ఎలా ప్రభువును స్తుతించుచున్నావు ? కాని నీ హృదయములో నెమ్మదిగా, సత్యము చెప్పకొనుచున్నావా ?
12. మన సంఘాలన్నియు పరిశుద్ధ స్థలాలేనా ? అక్కడ ప్రార్ధనా స్థావరాలున్నాయా ?
13. ప్రభుత్వనాయకుల మధ్యనైన తలవంచక చిన్నపిల్లలవలె జనమల మధ్య ప్రభువును మనము ఘనపరుస్తామా ?

## 40. ప్రభురాత్రి భోజనము మరియు బంట్రౌతులకు పనట్టబడుట.
## (లూకా 22 : 7 - 8, 13 - 23, 39 - 53 )

**లూకా 22**

7. పస్కా పశువును వధింపవలసిన పులియని రొట్టెల దినము రాగా ! యేసు

8. యేసు పేతురును యోహానును చూచి - మీరు వెళ్ళి మనము భుజించుటకై పస్కాను మన కొరకు సిద్ద పరుచుడని వారిని పంపెను.

13. వారు వెళ్ళి ఆయన తమతో చెప్పినట్టు కనుగొని పస్కాను సిద్దపరచిరి.

14. ఆ గడియ వచ్చినప్పడు ఆయనయు ఆయనతో కూడ అపొస్తులను పంక్తిని కూర్చుండిరి.

15. అప్పడాయన నేను శ్రమ పడక మునుపు మీతో కూడ ఈ పస్కాను భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని.

16. అది దేవుని రాజ్యములో నెరవేరు వరకు ఇక ఎన్నడును దానిని భుజింపనని మీతో చెప్పపున్నానని వారితో చెప్పి

17. ఆయన గిన్నె ఎత్తుకుని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి - మీరు దీనిని తీసుకొని మీలో పంచుకొనుడి.

18. ఇక మీదట దేవుని రాజ్యము వచ్చువరుకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పచున్నాననెను.

19. పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతాజ్ఞతాస్తుతులు చెల్లించి దాన్ని విరిచి వారికిచ్చి - ఇది మీ కొరకు ఇవ్వబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను.

20. ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని - ఆ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలనైన క్రొత్త నిబంధన.

21. ఇదిగో నన్ను అప్పగించుచున్న వాని చెయ్యి నాతో కూడ ఈ బల్ల మీద ఉన్నది.

22. నిర్ణయింపబడిన ప్రకారము మనుష్యకుమారుడు పోవుచున్నాడనిగాని ఆయన ఎవరి చేత అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమయని చెప్పెను.

23. వారు - ఈ పనిని చేయబోవు వాడెవరో అని తమలో తాము అడుగుకొనసాగిరి.

39. తరువాత ఆయన బయలుదేరి, తన వాడుక చొప్పన ఒలీవల కొండకు వెళ్ళగా శిష్యులను ఆయన వెంట వెళ్ళిరి.

40. ఆ చోటు చేరి ఆయన వారితో - మీరు శోధనలో ప్రవేశింపకుండునట్లు ప్రార్ధన చేయుడని చెప్పి,

41. వారి యొద్ద నుండి రాతి వేత దూరము వెళ్ళి మోకాళ్ళూని!

42. తండ్రీ, యీ గిన్నె నా యొద్ద నుండి (తొలగించుటకు ) నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా యిష్టము కాదు. నీ చిత్తమే సిద్దించును గాక అని ప్రార్ధించెను.

43. అప్పడు పరలోకము నుండి యొక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను.

44. ఆయన వేదన పడి మరింత ఆతురముగా ప్రార్ధన చేయగా ఆయన చెమట,నేల పడుచున్న గొప్ప రక్త బిందువులె ఆయెను.

45. ఆయన ప్రార్ధన చాలించి లేచి తన శిష్యుల వద్దకు వచ్చి, వారు దుఖ:ము చేత చేయుడని వారితో చెప్పెను.

46. మీరెందుకు నిద్రించుచున్నారు ? శోధనలలో ప్రవేశింపకుండునట్లు లేచి ప్రార్ధన నిద్రించుట చూచి

47. ఆయన ఇంకను మాటలాడుచుండగా, ఇదిగో జనులు గుంపుగా వచ్చిరి, పండ్రెండు మందిలో యూదా అనుబడినవాడు వారికంటె ముందుగా నడిచి యేసును ముద్దు పెట్టుకొనుటకు ఆయన యొద్దకు రాగా !

48. యేసు - యూదా, నీవు ముద్దు పెట్టుకుని మనుష్యకుమారుని అప్పగించుచున్నావా అని వానితో అనగా !

49. ఆయన చుట్టు ఉన్నవారు జరుగబోవు దానిని చూచి - ప్రభువా, కత్తితో నరుకుదుమా అని ఆయనను అడిగిరి.

50. అంతలో వారిలో ఒకడు ప్రధాన యాజకుని దాసుని కొట్టి, వాని కుడిచెవి తెగ నరికెను.

51. అయితే యేసు - ఈ మట్టుకు తాళుడని చెప్పి, వాని చెవి ముట్టి బాగుచేసెను.

52. యేసు తన్ను పట్టుకొన వచ్చిన ప్రధాన యాజకులతోను దేవాలయపు అధిపతులతోను పెద్దలతోను - మీరు బందిపోటు దొంగ మీదికి వచ్చినట్టు కత్తులతోను గుదియలతోను బయలుదేరి వచ్చితిరా!

53. నేను అనుదినము మీ చెంత దేవాలయములో ఉన్నప్పడు మీరు నన్ను పట్టుకొనలేదు; అయితే ఇది మీ గడియము అంధకార సంబంధమైన అధికారము అనెను.

## 40.చివరి రాత్రి భోజనము మరియు బంట్రౌతులకు పెట్టబడుట
## ( లూకా 22 : 7 - 8, 13 - 23, 39 - 53 )
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** ఇశ్రాయేలీయులకు పస్కావిందు ఒక అలవాటై యుండెను. సంహారపు దూత ఐగుప్తీయుల యెక్క తొలిచూలు సంహరించినపుడు జ్ఞాపకార్థపు వేడుకగా ఈ పస్కా ప్రారంభించబడింది. అయితే ఇశ్రాయేలీయులు దాటి పొయిరి. పస్కా వేడుకలో బాగంగా ఇశ్రాయేలీయులు ఐగుప్తులో జ్ఞాపకార్థమై గొర్రె పిల్లను వధించి దాని రక్తమును వారి ఇంటి ద్వారభందముల మీద రాసుకొని మాంసమును వండుకొని భుజించిరి. యేసు ప్రభువువారు తను సిలువ శిక్షకు అప్పగింప బడబోయే ముందు ఇశ్రాయేలీయుల వాడుక ప్రకారంగా తన శిష్యులతో కలసి పస్కా విందులో పాల్గొనెను. వధించబడి రక్తము చిందించిన ఆ గొర్రె పిల్ల యేసు ప్రభువు యొక్క అర్పణకు సాదృశ్యమై యున్నది. మరణము నుండి మనలను దాటించుట యేసు ప్రభువు వధించబడిన గొర్రెపిల్ల యేసు పస్కా విందు సమయములో రొట్టెను తీసుకొని ఇది నా శరీరమని, ద్రాక్షరస పాత్రను ఎత్తుకొని ఇది నా రక్తమని వారితో చెప్పెను. యేసు అర్పణ ద్వారా మనకు పాపక్షమాపణ కలుగుచున్నది.

**గురి ఆశయాలు : GOALS**

**జ్ఞానము : KNOWLEDGE**

శిష్యులు శోధనలో పడి ఇస్కయోతు యూదా యేసును పట్టించినట్టుగా మనమును శోదర్కొంటామని గుర్తించుట.

పస్కా గొర్రె పిల్ల యేసు అని, మన పాపములకు మనము చెల్లించవలసిన ఆ వెలను తాను చెల్లించి మనలను నిత్యమరణము తప్పించాడని గ్రహించుట.

**తీరు విదము :ATTITUDE**

యేసు అర్పణ వలన మాత్రమే మనము శుద్ధీకరించబడి పాప క్షమాపణ పొందుదమని యెరిగి ఆయనకు మనము అప్పగింపబడుట

మనము పాపులమైనప్పటికి యేసు మన పాపములకొరకు మరణించి పాప శిక్ష నుండి తప్పించినందుకు మనము ప్రభువునందు ఆనందించుట.

**కార్యాలు :ACTION**

యేసు మనము చెల్లించవలసిన ఆ పాపము యొక్క వెలను ఆయన చెల్లించాడని జ్ఞాపకము చేసుకొనుట

నిరంతరము ప్రభు భోజన సంస్కారాధన వేడుకను జరుపుకొనుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యబాగము :-**

యోహాను 1 : 29 "మరునాడు యేసు తన యొద్దకు రాగా చూచి ఇదిగో లోక పాపములు మోసికొని పోవు దేవుని గొర్రె పిల్ల అని చెప్పెను "

**ధ్యానము కొరకైన వాక్యబాగాలు :-**

(మత్తయి 26 : 17 - 56, మార్కు 14 : 12 - 26, 32 - 50,

అపో ॥కా 2 : 42 - 47, 1 కొరింథీ 10 : 16 - 17, 11 : 20 - 34

హెబ్రి 8 : 7 - 13, 12 : 2 - 3

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. పేతురు, యోహానులు ఏమి చేయవలెనని యేసుచెప్పెను ? వారు దానిని ఎక్కడ, ఎప్పడు తీసుకొనిరి?

    ( లూకా 22 : 7 - 8 )

2. పస్కా విందు ఏమైయున్నది ? పస్కా గొర్రె పిల్ల ఎవరు ?

    ( నిర్గమ 12 వ అధ్యాయం ) ( పస్కా గొర్రెపిల్ల యేసుక్రీస్తు )

3. పస్కాలోని యేసు శిలువ శిక్ష యొక్క ఆంతర్యమేమిటి ?

    ( యోహాను 1 : 29 )

4. యేసు శిష్యులతో భోజనము చేయుచున్నప్పడు ఆయన వ్యక్త పరిచిన భావం ఏమిటి ?

    ( లూకా 22 : 15 )

5. అది దేవుని రాజ్యములో నెరవేరు వరకు ఇక ఎన్నడును దాని భుజింపనని యేసు చెప్పిన మాటలోని అర్ధము ఏమిటి ?

    ( లూకా 22 : 19 - 20 )

6. గిన్నెను మరియు రొట్టెను గూర్చి ఆయన చెప్పినది ఏమిటి ? వారు ఏమి చేయవలెనని ఆయన చెప్పెను ?

    (లూకా 22 : 19 - 20 )

7. 'క్రొత్త నిబంధన' అనగా అర్ధము ఏమిటి ?

    ( లూకా 22 : 20, 1 యోహాను 1 : 7, హెబ్రి 8 : 10 )

8. నన్ను జ్ఞాపకము చేసుకొనుటకు దీనిని చేయుడి అనగా అర్ధము ఏమిటి ?

    ( లూకా 22 : 19 )

9. ఇస్కరియోతు యూదా బల్ల యొద్ద ఉండడము లోని  ఆంత్యర్యమేమిటి ?

    ( లూకా 22 : 21 - 23 )

10. శోధనలో ప్రవేశించకుండునట్లు ప్రార్ధించండి అని యేసు ఎందుకు చెప్పాడు ?

    ( లూకా 22 : 40 - 46 )

11. తన గురించి ప్రార్ధనలో యేసు ఏమి మాట్లాడాడు ?

    ( లూకా 22 : 42 )

12. దూత ఏమి చేసింది ? మరియు ఆయన చెమట రక్త బిందువులు వలె నేలను పడడము మనకు ఏమి తెలియ జేస్తుంది ?

    ( లూకా 22 : 43 - 44 )

13. యేసును పట్టించుటకు ఇస్కరియోతు యూదా ఏమిచేశాడు

    ( లూకా 22 : 47 -48 ) ( ముప్పది వెండి రూకలు తీసుకొన్నాడు )

14. యేసును పట్టుకొన్నప్పడు ఆయన పరుగెత్తలేదు, తిరగబడలేదు ఏదైనా చేయడానికి శిష్యులకు అనుమతి ఇవ్వలేదు ఎందుకని ?

    (లూకా 22 : 49 - 52 ) ( హెబ్రీ 12 : 2 - 3 )

**చర్చనీయాంశాలు :-**

1. మన క్యాలెండర్‌లో పస్కా ఎప్పుడు వస్తుంది ? పస్కా మనకు ఏదైనా బావాన్నిస్తుందా ?
2. ప్రభురాత్రి భోజనము మనకు ఎలా సహాయ పడుతుంది ?
   (లూకా 22 : 17 - 20 )
3. నూతన నిబంధన అర్థము ఏమిటి ?
   ( లూకా 22 : 20 )
4. రొట్టె, ద్రాక్షరసము మనకిచ్చే అర్థము ఏమిటి ?
   ( లూకా 22 : 19 - 20 )
5. శోదనలను (జయించడానికి) లేదా శోధనల నుండి తప్పించడానికి ప్రార్థన ఎందుకు అవసరము?
   ( లూకా 22 : 40 )
6. ఇస్కరియో యూదా వలె మనము ఎలా యేసును పట్టించిన వారమగుదుము ?
   ( లూకా 22 : 48 )
7. మనము నివశించే ప్రాంతాల్లో మనము చెప్పవలసినది ఏమిటి ? మన గురించా ? మనము చేసిన పనుల గురించా ?
8. మనము ఎదుర్కొన్న కొన్ని శోధనలు ఏమిటి ? మన బలహీనతలా ? ప్రార్థన అవసరతలో క్షమాపణ కొరకు ?
9. ఎందుకు యేసు తండ్రి చిత్తము జరిగించాడు ? వెను దిరగక ఆయన ఎలా నిలబడ్డాడు ? మనము ఎందుకు ఆయనకు అప్పగించుకొనవలెను ?
   ( లూకా 22 : 42 )

## 41. యేసు శోదన, సిలువ మరణం మరియు సమాధి

## మత్తయి 27 : 11 - 66

**మత్తయి 27**

11. యేసు అధిపతి యెదుట నిలచెను; అప్పుడు అధిపతి - యూదుల రాజువు నీవేనా ? అని ఆయన నడుగగా యేసు అతని చూచి - నీవన్నట్టే అనెను.

12. ప్రధాన యాజకులును పెద్దలును ఆయన మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమియు ఇయ్యలేదు

13. కాబట్టి పిలాతు నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా ? అని ఆయనను అడిగెను.

14. అయితే ఆయన ఒక మాటకైనను అతనికి ఉత్తరమివ్వలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను

15. .జనులు కోరుకొనిన యొక ఖైదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుక.

16. ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖైదీ చెరసాలలో ఉండెను.

17. కాబట్టి జనులు కూడి వచ్చినప్పుడు పిలాతు - నేనెవరిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారు. బరబ్బనా లేక క్రీస్తనబడినా యేసునా అని వారిని అడిగెను.

18. ఏలయనగా వారు అసూయ చేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి ఉండెను.

19. అతడు న్యాయ పీఠము మీద కూర్చుండి యున్నప్పుడు అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు, ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడతినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

20. ప్రధానయాజకులును, పెద్దలును, బరబ్బను విడిపించుమని అడుగుటకును, యేసును సంహరించుటకును, జన సమూహములను ప్రేరేపించిరి.

21. అధిపతి - ఈ యిద్దరిలో నేనెవనిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారని వారినడుగగా వారు - బరబ్బనే అనిరి.

22. అందుకు పిలాతు - ఆలాగైతే క్రీస్తనబడిన యేసును ఏమి చేతునని వారినడుగగా సిలువ వేయుమని అందరును చెప్పిరి

23. అధిపతి ఎందుకు ? ఇతడు ఏదుష్కార్యము చెసేనని అడుగగా వారు సిలువవేయుమని మరి ఎక్కువగా కేకలు వేసిరి.

24. పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తనవలన ప్రయోజన మేమియులేదని గ్రహించి, నీళ్ళు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుక్కొని ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.

25. అందుకు ప్రజలందరు -వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండుగాకనిరి.

26. అప్పడతడు వారు కోరినట్టు బర్నబను వారికి విడుదలచేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువ వేయనప్పగించెను.

27. అప్పడు అధిపతి యొక్క సైనికులు యేసును అధికార మందిరంలోనికి తీసికొని పోయి, ఆయన యొద్ద సైనికులనందరిని సమకూర్చిరి.

28. వారు ఆయన వస్త్రములు తీసివేసి, ఆయనకు ఎఱ్ఱని అంగీ తొడిగించి

29. ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒకరెల్లు ఆయన కుడి చేతిలలో నుంచి ఆయన ఎదుట మోకాళ్ళూని - యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి

30. ఆయన మీద ఉమ్మివేసి, ఆ రెల్లును తీసికొని దానితో ఆయనను తల మీద కొట్టిరి

31. ఆయనను అపహరించిన తరువాత ఆయన మీదనున్న ఆ అంగీని తీసివేసి ఆయన వస్త్రములునకు తొడిగించి, సిలువ వేయుటకు ఆయనను తీసికొని పోయిరి.
32. వారు వెళ్ళుచుండగా కురేనీయుడైన సీమోనను ఒకడు కనబడగా ఆయన సిలువ వేయుటకు అతనిని బలవంతము చేసిరి.
33. వారు కపాలస్థలమును అర్ధమిచ్చు గొల్గొతా అనబడిన చోటికి వచ్చి
34. చేదు కలిపిన ద్రాక్షారసమును ఆయనకు త్రాగనిచ్చిరి గాని ఆయన దానిని రుచి చూచి త్రాగనొల్లక పోయెను.
35. వారు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీట్లువేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి.
36. అంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావాలి ఉండిరి.
37. ఇతడు యూదుల రాజైన యేసు అని ఆయన మీద మోపబడిన నేరము వ్రాసి ఆయన తలకు పైగా ఉంచిరి
38. మరియు కుడివైపున ఒకడును ఎడమ వైపున ఒకడును ఇద్దరు బందిపోటు దొంగలు ఆయనతో కూడ సిలువ వేయబడిరి,
39. ఆ మార్గమున వెళ్ళుచుండిన వారు తలలూచుచు
40. దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము; నీవు దేవుని కుమారుడవైతే సిలువమీద నుండి దిగుమని చుప్పచు ఆయనను దూషించిరి.
41. ఆలాగే శాస్త్రులును పెద్దలును ప్రధాన సయాజకులును కూడ ఆయనను అపహసించుచు
42. వీడు ఇతరులును రక్షించెను , తన్నుతానే రక్షించుకొనలేడు; ఇశ్రాయేలు రాజుగదా, యిప్పడు సిలువ మీద నుండి దిగిన యెడల వాని నమ్ముదుము
43. వాడు దేవుని యందు విశ్వాసముంచెను, నేను దేవుని కుమారుడనని చెప్పెను గనుక ఆయనకిష్టడైతే ఆయన ఇప్పడు వానిని తప్పించునని చెప్పిరి.
44. ఆయనతో కూడ సిలువ వేయబడిన బందిపోటు దొంగలును ఆలాగే ఆయనను నిందించిరి.
45. మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటల వరకు ఆదేశమంతట చీకటి కమ్మెను.
46. ఇంచుమించు మూడు గంటలప్పడు యేసు - ఏలీ; ఏలీ , లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను ఆ మాటకు నా దేవా, నా దేవా , నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్ధము
47. అక్కడ నిలిచియున్న వారిలో కొందరా మాట విని - ఇతడు ఏలీయాను పిలుచుచున్నాడనిరి.
48. వెంటనే వారిలో ఒకడు పరుగెత్తుకొని పోయి, స్పాంజీ తీసికొని చిరకాలో ముంచి రెల్లున తగిలించి ఆయనకు త్రాగనిచ్చెను.
49. తక్కినవారు ఊరకుండుడి ఏలీయా అతని రక్షింపవచ్చునేమో చూతమనిరి.
50. యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను
51. అప్పడు దేవాలయపు తెరపై నుండి క్రింద వరకు రెండుగా చినిగెను, భూమి వణకెను, బండలు బద్దలాయెను.
52. సమాధులు తెరవబడెను, నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను.
53. వారు సమాధులలో నుండి బయటికి వచ్చి అయన లేచిన తరువాత పరిశుద్ధపట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి.
54. శతాధిపతియు అతనితో కూడ యేసునకు కావలియున్నవారును, భూకంపమును జరిగిన కార్యములన్నింటిని చూచి మిక్కిలి భయపడి - నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పకొనిరి

55. యేసునకు ఉపచారము చేయుచు గలిలయ నుండి ఆయనను వెంబడించిన అనేక మంది స్త్రీలు అక్కడ దూరము నుండి చూచుచుండిరి.

56. వారిలో మగ్దలేనే మరియయు, యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు ,జెబెదయి కుమారుల తల్లియు ఉండిరి

57. యేసు శిష్యుడుగానున్న అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి

58. పిలాతు నొద్దకు వెళ్ళి యేసు దేహమును తనకిమ్మని అడుగగా పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను.

59. యోసేపు ఆదేహమును తీసికొని శుభ్రమైన నారబట్టతో చుట్టి

60. తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి ,సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్ళిపోయెను.

61. మగ్ధలేనే మరియయు, వేరొక మరియయు, అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండియుండిరి.

62. మరునాడు అనగా సిద్ధపరుచు దినమునకు మరుసటి దినమున ప్రధాన యాజకులును పరిసయ్యులును పిలాతు నొద్దకు కూడివచ్చి

63. అయ్యా ఆ వంచకుడు సజీవుడై యుండినప్పడు - మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపకమున్నది.

64. కాబట్టి మూడవ దినమువరకు సమాధిని భద్రము చేయ నాజ్ఞాపించుము ; వాని శిష్యులు వచ్చివానిని ఎత్తుకొని పోయి - ఆయనమృతులలో నుండి లేచెనని ప్రజలతో చెప్పదురేమో ; అప్పడు మొదటి వంచనకంటె కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి.

65. అందుకు పిలాతు కావలివారు ఉన్నారు గదా మీరు వెళ్ళి మీ చేతనైనంత మట్టుకు సమాధిని భద్రము చేయుడని వానితో చెప్పెను.

66. వారు వెళ్ళి కావలి వారిని కూడ ఉంచుకొని, రాతికి ముద్రవేసి సమాధిని భద్రము చేసిరి.

## 41.యేసు శోధన, సిలువమరణము, మరియు సమాధి.

## (మత్తయి 27 : 11 - 66 )

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం : INTRODUCTION :-** హోసన్నా జయముప్రభువునామమము పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాక జనసమూహము కేక వేయడము జరిగిన కొన్ని దినాలకు, అదే .జనసమూహము యేసును సిలువ వేయుడని కేకలు వేసిరి. ఎందుకు యేసు చనిపోయాడు ?శిష్యులా, ఇస్కరియోతు యూదా లేక యాదానాయుకులా ఎవరు ఆయన మీద నేరము మోపినందునా ? సైనికుల ఒత్తిడి మేరకు పిలాతు శిక్షకు అప్పగించినా ? మరి ఎందుకు ? లోకపాపములనిమిత్తము యేసు చనిపోయినట్టయితే అందులో నీవు నేనను అందరము ఉన్నాము మనమందరము ఆయన మరణానికి కారణము.

**గురి, ఆశయాలు :GOALS**

**జ్ఞానము :KNOWLEDGE**

యేసు మన పాపముల కొరకు మరణించి సిలువపై మన శిక్షనంతటిని తీసి వేశాడని గ్రహించుట.
యేసు క్రీస్తు ద్వారా దేవునితో మనకు సంధి చేయబడిందని అర్థము చేసుకొనుట.

**తీరు, విదము :ATTITUDE**

పాపమును బట్టి దాని వెలలో బాగంగా హృదయాన్ని పగులగొట్టుకొనుట.
శతాధిపతి చెప్పినట్లు ప్రభువు మనపాపముల కొరకు మరణించడానికి ఇష్టబడినందున “ఈయన దేవుని కుమారుడు” అని నమ్మవలెను.

**కార్యాలు :ACTION**

మారు మనస్సు పొంది యేసు వైపు తిరుగుట.
ఆయన రక్తము ద్వారా సమకూర్చబడిన దేవుని రక్షణను మరియు క్షమాపణ పొంది జీవించుట.

**జ్ఞాపకముంచు కొనవలసిన వాక్యబాగాలు :-**

హెబ్రి 9 : 27 - 28 “ మననుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను ఆ తరువాత తీర్పు జరుగును ! అలాగుననే క్రీస్తు కూడ అనేకులు పాపములను భరించుటకు ఒక్కసారే అప్పగింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవ సారి ప్రత్యక్షమగును.”

**ధ్యానము కొరకైన భాగాలు :-**

మత్తయి 26 : 36 - 27 : 10, మార్కు 14 : 43 - 15 : 47
లూకా 22 : 1 - 23 : 56, యోహాను 18 : 1 - 19 : 42.

**పాఠమునందలి ప్రశ్నలు :-**

1. "యూదుల రాజు" అనే అంశము యొక్క అర్థమేమిటి ?

( మత్తయి 27 : 11 )

2. వారు నేరము మోపినప్పుడు ఎందుకు యేసు జవాబివ్వలేదు ?

( మత్తయి 27 : 12 - 14 ) ( యెషయా 53 : 7 )

3. ఈ పరిస్థితులలో పిలాతు యేసును ఎలా తప్పించప్రయత్నము చేశాడు ?

( మత్తయి 27 : 15 - 21, 24 )

4. బర్బబా ఎవరు ? ఎందుకు ఆయన విడుదలయ్యాడు ?

( మత్తయి 27 : 16 - 18, లూకా 23 : 19 )

5. బర్బబాను విడుదల చేయమని కేకలు వేసిన జనసమూహము ఎవరు ? ఎందుకు ?

( మత్తయి 27 : 21 - 22 )

6. సైనికులు యేసును ఏమి చేసిరి ?

( మత్తయి 27 : 27 - 31, 35 )

7. యేసును అపహాస్యముచేయుటలోను చంపుటలోను పాలు పొందినది ఎవరు ?

8. యేసు తలపై ఏమి పెట్టిరి ?

( మత్తయి 27 : 36 - 37 )

9. యేసునకు సిలువ యొద్ద ప్రజ.ల యొక్క నిందలు ఏమిటి ?

( మత్తయి 27 : 39 - 44 )

10. "నా దేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి" అని యేడ్వడములోని అర్థమేమిటి ?

( మత్తయి 27 : 46 )

( యెషయా 53 : 6, 12, 2 కొరింటీ 5 : 21 చూడండి )

11. దేవాలయపు తెర రెండుగా చినగడములోని ఆంతర్యము ఏమిటి ?

( మత్తయి 27 : 54 )

12. శతాధిపతి ఏమని సాక్ష్యమిచ్చెను ?

( మత్తయి 27 : 57 - 61 )

13. యేసు యొక్క మరణము, పాతి పెట్టడము లోని భావమేమిటి ?

( మత్తయి 27 : 57 - 61 )

14. సమాధిని భద్రపర్చుటకు బంట్రౌతు యొక్క అభ్యర్థన గురించిన అసాదారణమైన విషయమేమిటి?

( మత్తయి 27 : 60 - 60 )( మత్తయి 27 : 64 )

**చర్చనీయాంశాలు :-**

1. మన జీవితాల వలన మనము యేసు ఎవరు అని చెప్పవచ్చు ?
2. యేసు మనకొరకు మరణించాడని నమ్మడానికి గల అనేక కారణాలు ఏమిటి ?
3. ఏ విధంగా మన విశ్వాసము గురించి అడ్డంకులుంటాయి ?

   ( మత్తయి 27 : 15 - 24 )
4. యూదుల రాజు యేసు అనేమాట యొక్క అర్థము ఏమిటి ?

   ( మత్తయి 27 : 11 )
5. మన మీద నేరము మోపబడిడినపుడు ఎలా స్పందిస్తాము ? ఎందుకు ?
6. హోసన్నా జయమని అరిచిన జనమే యేసుని సిలువ వేయుడని కేకలు వేయడము లో మనము అర్థము చేసుకొనేది ఏమిటి ?

   ( మత్తయి 27 : 22 - 23 )
7. ఏ విదంగానైన మనము బర్బబా వలె ఉన్నామా ?

   ( మత్తయి 27 : 16 - 17 )
8. సైనికులు యేసును చేసినట్లుగా మనము చేయుచున్నామా ? ఎలా ?

   ( మత్తయి 27 : 27 - 31, 35 )
9. యేసు మనలను చెయ్యివిడవడములోని అర్థమేమిటి ?

   ( మత్తయి 27 : 46 )
10. యేసు మనకొరకు చనిపోయినపుడు ఏమి జరిగింది ?

    ( మత్తయి 27 : 50 - 54 )
11. శతాధిపతి వలె యేసు ఎవరో నీవు చెప్పగలవా ?

    ( మత్తయి 27 : 54 )
12. యేసు నీకు చేసిన దానికి బదులుగా నీవు ఆయన కొరకు ఏమి చేయగలవు ?
13. 'ఆయన పునరుత్థానుడయ్యాడా' అనే అనుమానపు ప్రశ్న ఎదురైతే నీవు ఎలాగుసమాధానమివ్వగలవు?

    (మత్తయి 27 : 56 - 66 ) ( హెబ్రి 2 : 9 )

## పునరుత్థానము మరియు గొప్ప ఆజ్ఞ
## మత్తయి 28 : 1 - 20

1. విశ్రాంతి దినము గడచి పోయిన తరువాత ఆదివారమున, తెల్లవారుచుండగా మగ్దలేనే మరియయు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి
2. ఇదిగో ప్రభువు దూత పరలోకంనుండి, దిగివచ్చి, రాయి పొర్లించి దాని మీద కూర్చుండెను, అప్పడు మహా భూకంపము కలిగెను.
3. ఆ దూత స్వరూపము మెరుపువలె నుండెను అతని వస్త్రములు హిమమంత తెల్లగా ఉండెను.
4. అతనికి భయపడుట వలన కావలి వారు వణికి చచ్చిన వారి వలె నుండిరి.
5. దూత ఆ స్త్రీలను చూచి - మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదుకుచున్నారని నాకు తెలియును.
6. ఆయన ఇక్కడ లేడు తాను చెపినట్టే ఆయన లేచియున్నాడు రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి
7. త్వరగా వెళ్ళి ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు, అక్కడ మీరు ఆయనను చూతురు; ఇదిగో మీతో చెప్పితినననెను.
8. వారు భయముతోను మహా ఆనందముతోను సమాధి యొద్దనుండి త్వరగా వెళ్ళి ఆయన శిష్యలకు ఆవర్తమానము తెలుపపరుగెత్తుచుండగా
9. యేసు వారిని ఎదుర్కొని - మీకు శుభమని చెప్పెను వారు ఆయన యొద్దకు వచ్చి ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా
10. యేసు - భయపడకుడి; మీరు వెళ్ళి నా సహోదరులు గలిలయకు వెళ్ళ వలెననియు వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను.
11. వారు వెళ్ళుచుండగా కావలి వారిలో కొందరు పట్టణము లోనికి వచ్చి జరిగిన సంగతులన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి.
12. కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి
13. మేము నిద్ర పోవు చుండగా అతని శిష్యలు రాత్రి ఆలోచన చేసి వచ్చి అతనిని ఎత్తుకొని పోయిరని మీరు చెప్పడి ?
14. ఇది అధిపతి చెవిని బడిన యెడల మేమతని సమ్మతి పరచి మీకేమియు, తొందర కలుగ కుండ చేతుమని చెప్పిరి.
15. అప్పడు వారు ఆ ద్రవ్యము తీసికొని తమకు బోధింపబడిన ప్రకారము చేసిరి. ఆ మాట యూదులలో వ్యాపించి నేటి వరకు ప్రసిద్ధమైయున్నది
16. పదునొకండుమని శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయలోని కొండకు వెళ్ళిరి.
17. వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరిగాని, కొందరు సందేహించిరి.
18. అయితే యేసు వారియొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు స్వాధికారము ఇయ్యబడియున్నది.
19. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చును.
20. నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటనన్నిటిని గైకొన వలెనని వారికి భోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.

## 42.పునరుత్థానము మరియు గొప్ప ఆజ్ఞ
## ( మత్తయి 28 : 1 - 20 )
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**<u>పరిచయం : INTRODUCTION</u> :-** ఎంతో భయకంకరమైన వేదనతో కూడిన యేసు మరణము తరువాత యేసు అనుచరుడైన అరిమత్తయ యేసేపు యేసు దేహమును సమాధిచేసెను రోమా సైనికులు సమాధికాపలాగా యుండిరి. యేసు మరణించిన సమయములో ఆయన శిష్యులు నిస్సహాయులుగా యుండిరి దేవుని యొక్క అద్భుతమైన ప్రణాళిక ఏమిటో వారికి తెలియక యుండెను. యేసు పునరుత్థానుడవడము చూచినట్టుగా దేవుని కార్యాలు ఎంతో విజయవంతంగా ఉండునని చూడగలము; ఆయనకు మరణము మీద అధికారము ఉంది.

**<u>గురి, ఆశయాలు :- GOALS</u>**

**<u>జ్ఞానము :- KNOWLEDGE</u>**

యేసు మరణము మీద అధికారము కలిగి యున్నారని గ్రహించుట
అందరూ రక్షింపబడాలనే కోరిక దేవుడు కలిగి యున్నాడని తెలుసుకొనుట.

**<u>తీరు, విదము :-ATTITUDE</u>**

ఖాళీ సమాధిలో ఆయనను వెదకక ఆయన వాగ్ధానము మనస్సునందుంచుకొనుట
దేనికి భయపడకూడదు సజీవుడైన దేవుడు మనతో ఉన్నాడని ఎరుగుట

**<u>కార్యాలు :-ACTION</u>**

యేసు మరణ పునరుత్థానము నందలి విశ్వాసమువలన రక్షణ దొరుకునని చుట్టూ వున్న వారికి చెప్పట.
యేసు యొక్క ఆ గొప్ప ఆజ్ఞను లోకములో మోసికొని పోవుట.

**<u>జ్ఞాపక ముంచు కొనవలసిన వాక్యభాగాలు :-</u>**

1 కొరింథీ 15 : 36 "నాకియ్యబడిన ఉపదేశము ను మొదట మీకు అప్పగించాలని అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను సమాధి చేయబడెను. లేఖనము ప్రకారము మూడవ దినమున లేపబడెను. ఈయన కేఫాకును, తరువాత పండ్రెగురిని కనబడెను. అటు పిమ్మట ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను. వీరిలో అనేకులు ఇప్పటి వరకు నిలిచి యుండిరి. కొందరు నిద్రించిరి ".

**<u>ధ్యానము కొరయైన వాక్యభాగాలు :-</u>**

మార్కు 16, లూకా 24, యోహాను 20, 1 కొరింథీ 15 : 3 - 6, 1 తిమోతి 2 : 4 )

**పాఠము నందలి ప్రశ్నలు :-**

1. యేసు అనుచరులలో మొట్ట మొదట సమాధి యొద్దకు వచ్చినది ఎవరు ?
   ( మత్తయి 28 : 1 )
2. సమాధిపై గల బండను తొలగించినది ఎవరు ? ఎందుకు ?
   ( మత్తయి 28 : 2 )
3. దూత వచ్చినపుడు కాపలాదారుని యొక్క స్పందన గురించిన ఆసక్తి ఏమిటి ?
   ( మత్తయి 28 : 4 )
4. అధికారులకు ప్రధానయాజకులకు కనబడకుండా స్త్రీకి, ఆయన శిష్యులకు యేసు ఎందుకు కనబరుచుకొన్నాడు ?
   ( మత్తయి 28 : 5, 17 )
5. యేసు ఆ స్త్రీ కి ఇచ్చిన సందేశములోని భావమేమిటి ?
   ( మత్తయి 28 : 5 )
6. యేసుకు ఏమి జరిగింది మరియు ఆయన శిష్యులను ఎక్కడ కలుసుకొన్నాడు ?
   ( మత్తయి 28 : 6 - 7 )
7. ఈ శుభవార్తను ఆ స్త్రీ ఎవరికి చెప్పింది ?
   ( మత్తయి 28 : 7 )
8. సమాది యొద్దకు వెళ్లినపుడు ఆ స్త్రీ యొక్క వైఖరి ఎలా వుంది ?
   ( మత్తయి 28 : 8 )
9. మార్గమధ్యలో యేసు ఆ స్త్రీని కలుసుకొనడము నుండి మనము గ్రహించినది ఏమిటి ?
   ( మత్తయి 28 : 9 - 10 )
10. ప్రధాన యాజకుల, పెద్దలు కావలి వారికి ద్రవ్యమిచ్చి ఆయనను ఎవరో తీసుకొని వెళ్లెనని చెప్పమని ఎందుకు అన్నారు ?
    ( మత్తయి 28 : 12 - 14 )
11. శిష్యులు యేసును చూచినప్పడు ఎలా స్పందించారు ?
    ( మత్తయి 28 : 16 )
12. యేసు తన శిష్యులు ఎట్టి అధికారము ననుగ్రహించెను ?
    ( మత్తయి 28 : 17 )
13. యేసు తన శిష్యులు ఎట్టి అధికారము ననుగ్రహించెను ?
    ( మత్తయి 28 : 18 )
14. యేసు శిష్యులకు ఏ ఆజ్ఞను ఇచ్చాడు ?
    ( మత్తయి 28 : 18 - 20 )

**చర్చనీయాంశాలు :**

1. ఖాళీ సమాధి యొక్క ముఖ్యవిషయము ఏమిటి ?
   ( మత్తయి 28 : 6 )
2. యేసు సజీవుడు అనే వాస్తవానికి నీ వ్యక్తిగత స్పందన ఏమిటి ?
   ( మత్తయి 28 : 9 )
3. దూత వర్తమానము యొక్కభావమేమిటి ?
   ( మత్తయి 28 : 5 - 9 )
4. పునరుత్థానము యేసును గూర్చి ఏమి తెలియజేయుచున్నది ?
   ( రోమా 1 : 4 )
5. యేసు పునరుత్థానపు ఋజువును ప్రజలు ఎందుకు కప్పిపుచ్చడానికి ప్రయత్నము చేశారు ?
   ( మత్తయి 28 : 11 - 15 )
6. మత్తయి 28 : 19 - 20 లోని యేసు ఆజ్ఞను ఎలా మోసికొని పోవుచున్నాయి ?
7. యేసు ఇచ్చిన అధికారము మనకు ఏ విదంగా దోహదపడుతుంది ?
   ( మత్తయి 28 : 18 )
8. సమస్త జనులను శిష్యులనుగా చేయుడి లనే గొప్ప ఆజ్ఞకు మనము విధేయులుగా ఉండడానికి దేవుని వాగ్దానపు ప్రోత్సాహము ఏమిటి ?
   ( మత్తయి 28 : 20 )
9. యేసు స్త్రీని మార్గములోను, శిష్యులను గలిలయలోను కలుసుకొన్నాడు; ఈ దినము ఆయన మనల్ని ఎక్కడ కలుసుకొంటాడు ?
   ( ప్రార్ధనలో, ఆరాధనలో )